తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
10 మార్చి 2026
పేజీలు : 12
Follow :



# పంట నమోదు తప్పనిసరి

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



కొల్చారం, మార్చి 9 (జనం సాక్షి): రైతులకు ప్రభుత్వ పథకాలు అందాలంటే పంట వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ వ్యవసాయ అధికారులకు సూచించారు. మే 10వ తేదీ లోపు అన్ని పంటల నమోదుకు చివరి తేదన్నారు. మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం అప్పాజీ పల్లి లో పంట నమోదు యాప్ పనితీరును సోమవారం క్షేత్రస్థాయిలో కలెక్టర్ పంట పొలాలకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంటల నమోదుకు వ్యవసాయ శాఖ గ్రామ స్ధాయిలో ప్రయివేట్ సర్వేయర్ల ద్వారా డిజిటల్ పంట సర్వేకి శ్రీకారం చుట్టింది. జియో-రిఫరెన్స్ చేయబడిన కాడాస్ట్రల్ మ్యాప్లు వున్న గ్రామాలలో ప్రయివేట్ సెర్వేయేర్లా కేంద్ర ప్రభుత్వం యాప్‌లో పంట నమోదు చేస్తారు. కాడాస్ట్రల్ మ్యాప్ అందుబాటులో లేని గ్రామాలలో మండల వ్యవసాయ అధికారులు రాష్ట్ర ప్రభుత్వ యాప్ ) లో పంట నమోదు చేస్తారు అన్నారు. ప్రతి రైతు పొలం వద్దకు (వాలంటీర్) అధికారి ప్రత్యక్షంగా వెళ్లి ఫోటోలు తీసి అక్కడ నుంచే ఆన్లైన్లో నమోదు అప్లోడ్ చేసేందుకు క్రాప్ బుకింగ్ పేరుతో మొబైల్ యాప్ తీసుకువచ్చిందన్నారు. పంట నమోదు వివరాలను మొబైల్ యాప్ ద్వారా పక్కాగా నమోదు చేయాలని సూచించారు. రైతులు ఏ పంట వేశారు? వాటికి ఏమైనా తెగుళ్లున్నాయా? అనేది గుర్తించి తీసిన ఫొటోను అక్కణ్నుంచే యాప్లో అప్లోడ్ చేస్తున్నట్లు వివరించారు.. జియో ట్యాగింగ్ ద్వారా ఆ సర్వే మిగతా 7లో

# విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



**ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం**

**పాఠశాలలో మధ్యాహ్న భోజన షెడ్యూలు పై కలెక్టర్ అసంతృప్తి**

**అనుమతి లేకుండా హెడ్మాస్టర్ గైర్హాజరుపై కలెక్టర్ ఆగ్రహం**

**ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా కలెక్టర్ ఇస్నాపూర్ పర్యటన**

సంగారెడ్డి ప్రతినిధి ,మార్చి 9 (జనం సాక్షి) విద్యారంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం దృష్టి సాధించిందని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య పేర్కొన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఇస్నాపూర్‌లోని జెడ్పీ హైస్కూల్ , డంపింగ్ యార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం, పారిశుధ్యం, ఉపాధ్యాయుల హాజరు తదితర అంశాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు పారిశుధ్యం, విద్యార్థులకు అందే సౌకర్యాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక మిగతా10లో

# మానేపల్లి పెద్దమ్మ తల్లి జాతర ఉత్సవాల్లో ఆవుల రాజిరెడ్డి



వెల్దుర్తి మార్చి 9 జనం సాక్షి ఆలయాలు ప్రశాంతతకు నిలయాలని టీపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. సోమవారం వెల్దుర్తి మండలంలోని మానేపల్లి గ్రామంలో నిర్వహించిన పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆ తల్లి ఆశీస్సులతో రైతులు గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఆయనను ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, ఎద్దులపల్లి మాజీ గ్రామ సర్పంచ్ దుర్గా గౌడ్, సీనియర్ నాయకులు శేఖ గౌడ్, తలారి మల్లేశం. పోతిరెడ్డి. నరసింహారెడ్డి, ముక్తా బాయ్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా న్యాయమూర్తిని కలసిన కలెక్టర్

మెదక్, మార్చి 9(జనం సాక్షి): జిల్లా న్యాయమూర్తి నీలిమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సోమవారం మర్యాదపూర్వకంగా మొక్క అందించి కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, న్యాయ పరిపాలనకు సంబంధించిన పలు అంశాలపై స్నేహపూ ర్వకంగా చర్చించారు.జిల్లాలో ప్రజలకు వేగవంతమైన న్యాయ సేవలు అందించేందుకు పరిపాలన, న్యాయ వ్యవస్థ పరస్పర సహకారంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వారు ప్రస్తావించారు. అలాగే జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సేవల మెరుగుదలకు తీసుకుంటున్న చర్యల గురించి జిల్లా కలెక్టర్ వివరించారు.

# ప్రజావాణి అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ

**అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలలో పాల్గొనాలి**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



మెదక్ జిల్లా బ్యూరో, మార్చ్ 9 (జనం సాక్షి): ప్రజావాణి అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి హాలులో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 80 వినతుల స్వీకరిం చారు. గతవారం ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు తీసుకున్న చర్యలపై శాఖల వారీగా అడిగి తెలుసుకున్నారు స్వీకరించిన ఆర్జీలకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని, క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను వెంటనే పరిశీలించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. అనంతరం అధికారులతో ప్రజావాణి అర్జీలపై, అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులందరూ క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించాలని, అభివృద్ధి పథకాలపై స్పష్టమైన నివేదికలు అందజేయాలని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యాన్ని సహించమని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. శాఖల వారీగా పనితీరు మరింత మెరుగుపడే దిశగా పటిష్ట కార్యచరణ ద్వారా ముందుకు పోతున్నామన్నారు. అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కరాటేలో బంగారు పతకం సాధించిన విద్యార్థులు

అయిజ జనంసాక్షి: జోగులాంబ గద్వాల జిల్లాలో ఇండోర్ స్టేడియంలో మాస్టర్ శ్రీహరి ఆధ్వ ర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ లో ఐజ మున్సిపాలిటీలో బ్రైట్ స్టార్ హై స్కూల్ విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధిం చారు. చిన్నారులను అభినందించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు 19వ వార్డు కౌన్సిలర్ మాస్టర్ షేక్షావలి ఆచారి. ఆయన మాట్లా డుతూ భవిష్యత్తులో రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయిలో ప్రతిభ చూపాలని నేటి సమాజంలో సెల్ఫ్ డిఫెన్స్ ఆత్మ రక్షణ కోసం నేర్చుకోవాలని మనం మొదటిగా ఆరోగ్యం కాపాడుకోవాలంటే అందరికీ ఫిట్నెస్ అవసరం గేమ్స్ ఆటలు ఇంపార్టెంట్ అలాగే ఐజ మున్సిపాలిటీ గోల్డ్ మెడల్స్ కొట్టిన చిన్నారులను నందకిషోర్ దుర్గ భవాని శంకర్ ప్రణీత సంజన స్నిగ్ధ కార్తికేయన్ అఫాన్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్రైట్ స్టార్ స్కూల్ హెడ్ మాస్టర్ ఎస్తేర్ , కరాటే కోచ్ నవదీప్ సాగర్ పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటుంటే టీకాల నివారణ

శ్రీరంగాపూర్ మార్చి 9 జనం సాక్షి.

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఈ నెల 10 నుండి ఏప్రిల్ 9వ తేదీ వరకు పశువులకు గేదెలకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలువైనట్లు జూనియర్ పశువైద్యాధికారి వీళ్ళత మరియు ఎంపీ ఎండి హబీబ్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మూడు నెలల వయసు పైబడిన అన్ని పశు వులకు టీకాలు వేయించాలని సూచించారు. పశుపోషకులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరం విజయవంతం

– డాక్టర్ జయచంద్ర ప్రసాద్

లింగాల ,మార్చ్ 9 (జనం సాక్షి)

నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండల పరిధిలోని అవుసలికుంట గ్రామపంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో సోమవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ నాయక్ ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబడిపల్లి లింగాల మండలం ఆధ్వర్యంలో అవు సలికుంట గ్రామంలో డాక్టర్ జయచంద్ర ప్రసాద్ యాదవ్ నేతృత్వంలో గ్రామ పెద్దలు రంగినేని శ్రీనివాసరావు గారి సూచనల మేరకు గ్రామ సర్పంచ్ కోడావత్ మంగమ్మ సమక్షంలో గ్రామ పంచాయతీ కార్యాలయం లో( గ్రామ సచివాలయం) ప్రత్యేక టీబీ వైద్య శిబిరం నిర్వహించినట్లు ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ జయచంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరం ముఖ్య ఉద్దేశం వల్లరబుల్ పాపులేషన్ ,ధూమ, మద్యపానం సేవించేవారు, మధుమేహ వ్యాధిగ్రస్తులు, బిపి, ధీర్ఘ కాలిక వ్యాధిగ్రస్తులు లలో రెండు వారాలకు మించి ఏడతెరిపి లేని దగ్గు, ఛాతిలో నొప్పి,సాయంత్రం వేళల్లో జ్వరం ఆకలి లేకపోవడం బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్న వారికి ఎస్బిఐ ఫౌండేషన్ భవిష్య భారత్ సంస్థ వారిచే 150 మందికి పరీక్షలు నిర్వహించి ఎక్స్రే లు తీయగ 10 క్షయ వ్యాధి అనుమానితులుగా గుర్తించి వ్యాధి నిర్ధారణ కొరకు తేమడ పరీక్ష శాంపిల్ ను సేకరించి నాగర్ కర్నూల్ సి బి నాట్ ల్యాబ్ కు పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడావత్ మంగమ్మ, డిప్యూటీ సర్పంచ్ చాపల మధ క్షయ పర్యవేక్షకులు ఎండి ఆరిఫ్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి ఎన్ చంద్రయ్య, వార్డ్ సభ్యులు శాంతి, గౌతమ్ కుమార్, మషన్న,ఫీల్డ్ అసిస్టెంట్ జి మల్లేష్, కోడావత్ స్వామి, సింగల్ విండో మాజి చైర్మన్ హనుమంత్ రెడ్డి, ఎంఎల్ హెచ్ పి లు శిరీష, మానస, సూపర్వైజర్ లక్ష్మమ్మ , హెల్త్ అసిస్టెంట్లు మల్లేష్, రామచందర్,పాల్గొన్నారు



# ఉపాధిహామీ కూలీలకు పాముకాటు

అయిజ జనం సాక్షి: అయిజ మండలంలోని వేణి సోంపురం గ్రామంలో సోమవారం ఉపాధి హామీ పనులు చేస్తుండగా ఇద్దరు కూలీలైనటువంటి బోయ మారెమ్మ ,నాయకి పద్మమ్మకు, ప్రమాదవశత్తు పాముకాటు గురి కావడం జరిగింది. వారిని వెంటనే పంచాయతీ కార్యదర్శి మరియు ఫీల్డ్ అసిస్టెంట్ ఐజ మండలంలోని గవర్నమెంట్ హాస్పిటల్‌కి చేర్చడం జరిగింది. ప్రభుత్వ డాక్టర్ వెంటనే స్పందించి వారికి చికిత్స చేశారు.
ఈ విషయమై ఎంపీడీవో భాస్కర్ ఫీల్డ్ అసిస్టెంట్లకు, టెక్నికల్ అసిస్టెంట్లకు పని ప్రదేశంలో ఇలాంటి సంఘటనలు జరిగితే మూఢనమ్మ కాలతో మంత్రగాళ్ళను ఆశ్రయించరాదని ప్రభుత్వ దవఖానకు వెళ్లి వైద్యము చేయించుకోవాలని తెలియజేశారు.



## ప్రజావాణికి 14 ఫిర్యాదులు



నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి9(జనం సాక్షి): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్క రించాలనీ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణింధర్ రెడ్డి, అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 14 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్య లను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను వివిధ శాఖల అధికారులు ఆర్ . డి.ఓ.రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ జట్ల ఎంపిక

గద్వాల టౌన్ మార్చి 9 జనంసాక్షి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా హ్యాండ్ బాల్ పురుషుల జట్ల ఎంపికను జడ్చర్ల మిని స్టేడియంలో ఆదివారం చేపట్టారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన దాదాపు 150 మంది క్రీడాకారులు హాజరయ్యారు. వీరిలో ప్రతిభ చూపిన వారిని ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. గద్వాల జిల్లాకు ఎంపికైన జట్టులో అశోక్, అద్భుత కుమార్, రాజేష్, సూర్యప్రకాష్, రాకేష్ ఎంపికయ్యారు. ఈ నెల 13 నుండి 15 వరకు హైదరాబాద్లోని చింతల్ బస్తి క్రీడా మైదానంలో జరుగునున్న 54వ తెలంగాణ అంతర్ రాష్ట్రస్థాయికు ప్రతినిత్యం వహించుచున్నారు. ఈ ప్రక్రియను జిల్లా హ్యాండ్ బాల్ జనరల్ సెక్రటరీ శంకర్ నాయక్ ప్రతిభ చాటిన క్రీడాకారులను అభినందించారు.



## ప్రతి మహిళ హక్కులను కాపాడుకోవాలి : తహశీల్దార్



అయిజ జనం సాక్షి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమశీ, సందర్భంగా ముఖ్య అతిథి తాసిల్దార్ ఎన్. జ్యోతి మహిళా దినోత్సవం యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. మహిళలు సమాజ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే గ్రామీణ మహిళలు విద్య, ఆరోగ్యం మరియు ఆర్థిక స్వావలంబనలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భవిష్య భారత్ సంస్థ మహిళల అభివృద్ధి కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఆమె ప్రశంసించారు. కార్యక్రమంలో మహిళల కోసం వివిధ వినోదాత్మక ఆటలు నిర్వహించరు. ఈ కార్యక్రమంలో ఉత్తనూర్ గ్రామ సర్పంచ్ రాణమ్మ, వెటర్నరీ డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ ఇందు మైత్రి మెడికల్ అధికారి, హెడ్మాస్టర్ విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఉపాధి ఉసురుతీస్తున్న బిజెపి

వ్యకాసం వనపర్తి జిల్లా అధ్యక్షులు.
యస్. అజయ్



అమరచింత జనం సాక్షి మండలం లోని పామిరెడ్డి పల్లి లో జరుగుతున్న ఉపాధి హామీ కూలీల సమస్యలు సోమవారం నాడు తెలుసుకుని అనంతరం అజయ్ మాట్లాడుతు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చినందుకు మేము ఖండిస్తున్నాం. గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం రాష్ట్ర ప్రభుత్వం 10% నిధులను ఉపాధికి ఖర్చుపెట్టేవారని కానీ కొత్త చట్టం ప్రకారం కేంద్రం 60% రాష్ట్రాలు 40 శాతం నిధులను భరించాలని నిబంధన తీసుకురావడం వల్ల ఉపాధి పథకాన్ని నీరు కార్చే విధంగా బిజెపి ద్వంద ప్రమాణాలకు పాల్పడుతు న్నదని విమర్శించారు.

జీఎస్టీ వల్ల ఇప్పటికే రాష్ట్రాలు ఆదాయం కోల్పోవడంతో తీవ్ర నష్టం లో ఉన్నటువంటి ప్రస్తుత తరుణంలో ఇలాంటి చట్టాలను సవరణ చేసి రాష్ట్రాలపై 40 శాతం భారం మోపడం తగదని దుయ్యబట్టారు. పని జరుగుతున్న ప్రదేశాలలో టెంట్ల సౌకర్యం ఏర్పాటు చేయాలని. పంచాయతీరాజ్ శాఖ ద్వారా ప్రతి గ్రామంలో మంచినీటి సరఫరా చేయాలని జీవోలు ఉన్నప్పటికీ అధికారుల అలసత్వం వల్ల అమలు కాకపోవడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. సంక్రాంతి నుంచి ఉపాధి పనులు చేసిన కూలీలకు పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిరోజు రెండు పూటలా ఫోటో క్యాప్చర్ చేయాలన్న నిబంధనలను సవరించాలని కోరారు. పని ప్రదేశంలో ప్రతి కూలికి రోజు ఓఆర్ యస్ ప్యాకెట్లను అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ వ్యకాస అమరచింత మండల అధ్యక్షులు కే.శంకర్. రైతు సంఘశీ మండలనాయకులు దేవర్ల మెహన్ బిల్లా. కూలీలు.అనంతమ్మ వెంకటన్న కుర్వ మన్నేమ్మ. పెద్ద మల్లేష్ పెంటన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సదరం శిబిరం విజయవంతం

## జనరల్ ఆసుపత్రి డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్

నాగర్ కర్నూల్, మార్చి 9 (జనంసాక్షి):
జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రత్యేకంగా గుర్తించిన తీవ్రమైన నరాల బలహీనత, తీవ్రమైన కండరాల బలహీనత గల వారికి సోమవారం నాడు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో నిర్వహించిన సదరం శిబిరాన్ని డిప్యూటీ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో వివిధ అంగవైకల్యాలతో ధ్రువీకరణ పత్రాలు పొంది, నేటికీ వారి శరీరంలో జరిగిన అధిక మార్పులు గుర్తించిన 56 మందికి నిర్వహించిన ప్రత్యేక సదరం శిబిరంలో ప్రత్యేక వైద్య నిపుణులు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. రవికుమార్ నాయక్ ఇతర వైద్య బృందం హాజరైన 44 మందిని ప్రత్యేకంగా పరీక్షలు జరిపారు. అదేవిధంగా ఈరోజు సదరం శిబిరంలో భాగంగా కంటి చూపు దృష్టిలోపం గల వారికి పది మందికి ప్రత్యేకంగా శిబిరంలో పరీక్షలు నిర్వహించారు. దాదాపు 100శాతం



అంగవైకల్యం ఉన్నవారికి రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్తులో అధిక మొత్తంగా పెన్షన్ మంజూరు చేయనున్నట్లు సదరం అధికారులు తెలిపారు. దృష్టిలోపం ఉన్న వారిని కంటి విభాగపు వైద్యులు డాక్టర్ ప్రియాంక వైద్య బృందం ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సదరం శిబిరం అధికారులు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పి.శ్రీనివాసులు, క్యాంప్ అడ్మిన్ ఏ. నరసింహారెడ్డి, క్యాంప్ కోఆర్డినేటర్ పి.ప్రభాకర్, క్యాంప్ డాటా ఎంట్రీ ఆపరేటర్లు ఏ.హైమావతి, ధాన్గట్ల చంద్రశేఖర్, నర్సింగ్ సూపర్డెంట్ మంజుల, నర్సింగ్ అధికారులు ఎం.ఆనంద్, సిబ్బంది యాదగిరి, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన రోగులు తదితరులు పాల్గొన్నారు.





## వ్యర్థాల నిర్మూలనే లక్ష్యం

జడ్చర్ల, మార్చి 9 (జనంసాక్షి): జడ్చర్ల మున్సిపాలిటీలో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 4వ రోజు సోమవారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. పరిశుభ్ర పట్టణం -- ప్రగతికి బాట థీమ్‌తో మున్సిపల్ కార్యాలయం నుండి భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రత్యేకంగా ఈ-వేస్ట్ సేకరణ డ్రైవ్ చేపట్టారు. ఇళ్లలోని పాడైపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులను సేకరించడంతో పాటు, బోయలకుంట పార్కులో ఆకు వ్యర్థాలతో కంపోస్ట్ ఎరువు తయారీని ప్రారంభించారు. అనంతరం 24వ వార్డులో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత, కమిషనర్ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## కస్తూర్బా గాంధీ విద్యాలయంలో వైద్య శిబిరం

పెబ్బేరు మార్చి 9 (జనం సాక్షి)
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక వందరోజుల భాగంగా సోమవారం పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. రాష్ట్రీయ బాల స్వస్థత కార్యక్రమం ద్వారా ప్రత్యేక ఆరోగ్య శిబిరంలో ఆరు రకాల స్పెషలిస్ట్ వైద్య సేవలు ద్వారా కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయము లో విద్యార్థినీ లకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఆర్‌బిఎస్‌కే డాక్టర్ శ్వేత, డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు.ఈ వైద్య పరీక్షల్లో జనరల్ మెడిసిన్ వైద్యులు స్త్రీ వ్యాధిని నిపుణులు, పిల్లల వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, దంత వైద్య నిపుణులు పాల్గొని, కంటి సమస్య తో 26 విద్యార్థినిలకు, దంత సమస్య తో 11 మంది విద్యార్థినిలు, అలాగే 27మంది విద్యార్థిని లకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి మందులు పంపిణీ చెయ్యడం జరిగింది కార్యక్రమంలో డాక్టర్ శిరీష, డాక్టర్ శ్రావ్య, డాక్టర్ నిహారిక, డాక్టర్ నరేష్, డాక్టర్ వినోద్, కళాశాల ప్రిన్సిపల్ పద్మ, హెల్త్ సూపర్వైజర్ పార్వతి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, తిరుపతయ్య, ూచీవీ మౌనిక, ప్రశాంతి, ఫార్మసీ ఆఫీసర్ అనురాధ ఆశ కార్యకర్త లు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత

### సిలోన్ బావి తండా సర్పంచ్ లక్ష్మీపతి నాయక్

వెల్దండ మార్చి 09 (జనంసాక్షి) :
వెల్దండ మండలం సిలోన్ బావి తండాకు బీటి రోడ్డు మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ రాత్లావత్ లక్ష్మీ పతి నాయక్ సోమవారం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి వినతి పత్రం అందజేశారు. సిలోని బావి తండా గ్రామపంచాయతీ పరిధిలోని పోచమ్మ తండా మెయిన్ రోడ్డు నుంచి పోచమ్మ తండా వరకు బీటీ రోడ్డు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. మట్టి రోడ్డు గుంతలతో ఉండడంతో వాహనాలు రాకపోకలకు తరచూ ప్రమాదాలు జరుగుతున్నా యని విన్నవించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా గ్రామంలో మొత్తం 3 బీటి రోడ్లు మంజూరు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రియాంక రవి, వార్డు నెంబర్ శ్రీను,శాంతి, దేవి రెడ్యా నాయక్,రాము,రమేష్,భీమ్ సింగ్, తుల్య,తౌర్య , పంతిలాల్, రాజశేఖర్, పవన్,ఆకాష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## 15న హాలో బహుజన ఛలో బడంగ్ పేట్

నాగర్ కర్నూల్, మార్చి 9 (జనంసాక్షి):
15వ తేదీన హైదరాబాద్ లోని బడంగ్ పేట్ లో దీూవీజజుఖీ, ఙూ-4, దీూా పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షిరాం 92వ జయంతి సందర్భంగా, బిఎస్పీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ నాయకత్వంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు బిఎస్పీ నాగర్ కర్నూల్ జోనల్ ఇంచార్జ్ పృథ్వీరాజ్, జిల్లా ఇంచార్జ్ కళ్యాణ్, జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా అధ్యక్షులు రాంచందర్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమం ద్వారా తెలంగాణ స్వరాష్ట్రం సిద్ధించందని, మాన్యవర్ కాన్షిరాం చూపించిన మార్గంలో తెలంగాణ రాష్ట్రములో బహుజన ఉద్యమం చేస్తే బహుజనులకు రాజ్యాధికారం సిద్దిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశానికి గుండెకాయ అయినటువంటి ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రములో బాబాసాహెబ్ డా. అంబేద్కర్, మహాత్మా జ్యోతిభాపూలేల మార్గంలో బిఎస్పీ పార్టీని స్థాపించి, 4 సార్లు బిఎస్పీ పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చిన ఘనత మాన్యవర్ కాన్షిరాం దని కొనియాడారు. భారతదేశ బహుజనుల రాజకీయాల దశ, దిశ మార్చిన గొప్ప నాయకుడు మాన్యవర్ కాన్షిరాం అని పేర్కొన్నారు. దేశంలోని ఆధిపత్య పార్టీలు డబ్బునోళ్లను, కులం ఉన్నోళ్లను పార్లమెంట్, అసెంబ్లీలకు పంపితే - సమాజంలో మెజారిటీ ఓట్లు ఉన్న బహుజనులను పార్లమెంట్, అసెంబ్లీలకు పంపిన ఘనత మాన్యవర్ కాన్షిరాం దని స్పష్టం చేశారు. ఇంతటి మహనీయుని 92వ జయంతి కార్యక్రమానికి జిల్లాలోని బహుజనులు అంత పెద్దఎత్తున్న తరలివచ్చి జయంతి సభను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. తదనంతరం నాగర్ కర్నూల్ మండలం, బొందలపల్లి గ్రామానికి చెందిన నాగపూరి రాజశేఖర్ బిఎస్పీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీహర్ష ముదిరాజ్, అచ్చంపేట్ అసెంబ్లీ నాయకులు నారిమల్ల శ్రీకాంత్, కల్వకుర్తి అసెంబ్లీ కమిటీ నాయకులు నీరటి రమేష్, నాయకులు ఆంజనేయులు, బాలరాజు, రమేష్, డి. రాముడు, దీూఖీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు సాయిబాబా, డివిజన్ అధ్యక్షులు రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచులకు ఒక్కరోజు శిక్షణ

అమరచింత ఆత్మకూరు జనం సాక్షి
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక అమలుకు సంబంధించి సర్పంచులు. తేదీ 12: 3 :2026 ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం వనపర్తి జిల్లాలోని కళ్యాణ సాయి గార్డెన్ రాజనగరం నందు నిర్వహించబడును.కావున మీరు.ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఓ ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థులకు పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన



అయిజ : జనం సాక్షి: ఐజ మండలం కిష్టాపురం గ్రామంలో ఎన్ఎస్ఎస్ వేసవికాల శిబిరంలో భాగంగా పచ్చ దనం, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎన్ఎస్ఎస్ యూనిట్- 1 ప్రోగ్రాం అధికారి రాఘవేంద్ర అన్నారు. అయిజ మండలంలోని కిష్టాపురంలో ఎన్ఎస్ఎస్ వేసవికాల శిబిరంలో భాగంగా శాంతినగర్ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు డ్రైనేజ్ కాలువలు తీసి, బ్లీచింగ్ పౌండర్ చల్లి రోడ్లును శుభ్ర పరిచారు. అనంతరం గ్రామంలోని రోడ్లపై పారుతున్న మురుగు కాల్వల్లో మట్టివేసి శుభ్రపర్చారు. విద్యార్థి దశ నుండి పరిసరాలు, పరిశుభ్రత, అయితే అం శాలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో కుమ్మరి నరేష్, పంచాయతీ సెక్రెటరీ తులసి కె. రాముడు వలంటీర్లు పాల్గొన్నారు.

## జెడ్పిహెచ్ఎస్ జిహెచ్ఎంగా నరసింహ గౌడ్

పెబ్బేరు మార్చి 9 జనం సాక్షి
పెబ్బేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా జి నరసింహ్ గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఉన్న జిహెచ్ఎం విష్ణువర్ధన్ రావుపై పాఠశాల విద్యార్థులు జిల్లా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఆయన్ను డిప్యూటేషన్‌పై అమరచింత జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాల కు బదిలీ చేశారు. దీంతో ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయ పోస్టును అదే పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్ గా పనిచేస్తున్న జి నరసింహ్ గౌడ్ కు బాధ్యతలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.



## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం

– సర్పంచ్ అలివేల ఆంజనేయులు

ఉర్కొండ మార్చి 09, (జనం సాక్షి)
గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని రాంరెడ్డి పల్లి సర్పంచ్ అలివేల ఆంజనేయులు స్పష్టం చేశారు. మండలంలోని రాంరెడ్డి పల్లి గ్రామంలో తడి చెత్త, పొడి చెత్త వాటి ఉపయోగాల గురించి గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామ ప్రజల పంచా యతీ సిబ్బంది సమక్షంలో అవగాహన కార్యక్రమం కార్యక్రమం నిర్వహిం చారు. భవిష్యత్తులో రాంరెడ్డిపల్లి గ్రామం అన్ని గ్రామాలకు ఆదర్శం అయ్యే లా గ్రామంలో ఉన్న పెద్దలు , యువకులు, ప్రజల సహకారంతో ప్రతి ఒక్క అంశాల్లో కూడా ప్రతి ఒక్క విషయంలో కూడా అందరి భాగస్వామ్యంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని సందర్భంగా తెలియజేశారు. గ్రామ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పారిశుద్ధ్యం పై దృష్టి సారించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు

అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్



వనపర్తి బ్యూరో మార్చ్ 9 జనం సాక్షి : నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ మార్గదర్శకంగా నిలుస్తున్నారని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ అన్నారు.మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా మహిళా అధికారులను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల పాత్ర సమాజ అభివృద్ధిలో ఎంతో కీలకమని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నారని తెలిపారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, వాటిని సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడంలో మహిళా అధికారులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ యాదయ్య, డీఆర్‌డీఓ ఉమాదేవి, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, ఏఓ భాను ప్రకాష్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా ధ్యాప నిఖిల్ రెడ్డి

ఊర్కొండ మార్చి 09 (జనం సాక్షి) : మండలంలోని తిమ్మన్న పల్లి గ్రామానికి చెందిన జయరాములు, రాచాలపల్లి గ్రామానికి చెందిన బూర్గుల వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందారు. కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కాంగ్రెస్ నాయకుల ద్వారా మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. తిమ్మన్న పల్లి సర్పంచ్ రేణమ్మ తిరుపతయ్య, రాచలపల్లి సర్పంచ్ మాడుగుల మహేష్,ఉప సర్పంచ్ కవిత వెంకటయ్య, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు జగదీష్, మాజీ ఉప సర్పంచ్ రాజు, నాయకులు నారాయణ, యాదయ్య, మాధు, శేఖర్, రాములు, వెంకటయ్య ,మధుసూధన్ రెడ్డి, వెంకటేష్, అంజి యాదవ్, గణేష్, హరీష్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



# ఫిర్యాదులు అర్జీలను వేగంగా పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్

వనపర్తి బ్యూరో మార్చు 9 జనం సాక్షి
ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జడ్పీ సీఈఓ యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు.



ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 35 దరఖాస్తులు వచ్చాయని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా అందరూ పరిసరాల పరిశుభ్రత పై పనిచేయాలని సూచించారు. అంతేకాకుండా ఆయా కార్యాలయాల్లో ఫైళ్లను సక్రమంగా నిర్వహించాలని, పెండింగ్ ఫైల్స్ ఏవైనా ఉంటే వాటిని పరిష్కరించాలని సూచించారు. జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మున్సిపల్ ఛైర్ పర్సన్ వాకిటి మానస హన్మంతు




మక్తల్, మార్చి 09 (జనంసాక్షి)
మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మున్సిపల్ ఛైర్ పర్సన్ వాకిటి మానస హన్మంతు అన్నారు. మక్తల్ పట్టణములో మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సమాచార హక్కు (రక్షణ ) చట్టం, ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్ పర్సన్ వాకిటి మానస హన్మంతుని సన్మానించారు. అనంతరం ఛైర్ పర్సన్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మక్తల్ పట్టణానికి పేరు తీసుకోరావాలని కోరారు. ఈ కార్యక్రమం లో మెర్సీ ఫౌండేషన్ అధ్యక్షురాలు హాజమ్మ, ఎంపీడీఓ రమేష్, సీడీపీఓ సరోజ, అడ్వొకెట్ సునీత, మహిళా సమాఖ్య సభ్యులు రాజేశ్వరి, కవిత, ఆర్ టి ఐ సభ్యులు నారాయణ పాల్గొన్నారు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలు

కల్వకుర్తిరూరల్,మార్చి09,(జనంసాక్షి): కల్వకుర్తి మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో ప్రతి ఏట రేణుక ఎల్లమ్మ ఆలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఎల్లమ్మ దేవత బ్రహ్మోత్సవాల లో భాగంగా సోమవారం అమ్మవారిని గ్రామంలో ఊరేగించారు. అనంతరం బొడ్రాయి వద్ద బైండ్ల వారిచే నాటక ప్రదర్శన చేపట్టారు. రేణుక ఎల్లమ్మ అమ్మవారిని గర్భగుడి నుండి గంగ స్థానానికి గ్రామస్తులు మహిళలు పెద్ద సంఖ్యలో డప్పు వాయిద్యాలతో గంగ స్థానాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం ఎల్లమ్మ దేవాలయం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పుట్ట బంగారు కు పోవడం జరిగింది. సాయంత్రం బైండ్ల వారిచే గ్రామంలో ఎల్లమ్మ రాక్షసుడు వేషధారణ వేసి రౌండ్ కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ పరిసరాల ప్రాంతంలో భక్తులకు తిను బండారాల దుకాణాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రేణుక ఎల్లమ్మ దేవాలయం బ్రహ్మోత్సవాల కమిటీ అధ్యక్షులు తోటపల్లి అనిల్ కుమార్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## బీటీ రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం



వెల్దండ మార్చి 09 (జనంసాక్షి) : వెల్దండ మండలం సిలోన్ బావి తండాకు బీటి రోడ్డు మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ రాత్లావత్ లక్ష్మీ పతి నాయక్ సోమవారం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి వినతి పత్రం అందజేశారు. సిలోని బావి తండా గ్రామపంచాయతీ పరిధిలోని పోచమ్మ తండా మెయిన్ రోడ్డు నుంచి పోచమ్మ తండా వరకు బీటీ రోడ్డు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. మట్టి రోడ్డు గుంతలతో ఉండడంతో వాహనాలు రాకపోకలకు తరచూ ప్రమాదాలు జరుగుతున్నా యని విన్నవించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా గ్రామంలో మొత్తం 3 బీటి రోడ్లు మంజూరు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఉప సర్పంచ్, ప్రియాంక రవి, వార్డు సభ్యులు శ్రీను, శాంతి, దేవి రెడ్యా నాయక్, రాము, రమేష్, భీమ్ సింగ్, తుల్య, తౌర్య, పంతిలాల్, రాజశేఖర్, పవన్, ఆకాష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రగతి హైస్కూల్‌లో స్వయం పరిపాలన

అమరచింత జనం సాక్షి
ఆత్మకూర్ పట్టణ కేంద్రంలోని ప్రగతి హై స్కూల్ ఆత్మకూరులో స్వయం పరిపాలన దినోత్సవం సోమవారం ఒక్కరోజు ఉపాధ్యాయ పాత్ర పోషించినం దుకు ఆనందాన్ని వ్యక్తం చేసిన పదో తరగతి విద్యార్థిని విద్యార్థులు విద్యార్థులకు బోధన చేశారు.



# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



అలంపూర్ మున్సిపాలిటీలో 2 కె రన్

అలంపూర్ మార్చి 9(జనం సాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 కార్యచరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం పురపాలక శాఖ ఆధ్వర్యంలో 2ని రన్ కార్యక్రమం చేపట్టారు. పురపాలక ఛైర్మన్ పిండి జయరాముడు, కమిషనర్ శంకర్ నాయక్ అలాగే కౌన్సిలర్లు సిబ్బంది కలిసి గాంధీ చౌక్ నుంచి టూరిజం వరకు రన్ నిర్వహించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్టు కమిషనర్ తెలిపారు.

**గుంటుపల్లి గ్రామంలో ప్రజా పాలన**



అమరచింత జనం సాక్షి మార్చి 9 : ఆత్మకూరు మండలంలోని గుంటుపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రకృతి వనాల క్రింద చెత్తను క్లీనింగ్ చేస్తూ గ్రామపంచాయతీ వర్కర్లతో వార్డ్ మెంబర్స్ కలిసి చెత్త చెదారం శుభ్రపరచడం జరిగింది. మండలం లోని 12 గ్రామపంచాయతీలో ఈ యొక్క 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమాన్ని కొనసాగుతుంది. ఎం.పీ.డీ.వో. శ్రీపాదు ఎం.పి.ఓ. శ్రీ రామ్ రెడ్డి గుంటుపల్లి సర్పంచ్ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం**



**శ్రీరంగాపూర్** : మండల పరిధిలోని కంభాళాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల యందు విద్యార్థులే ఉపాధ్యా యులై స్వయం పరిపాలన జరుపుకు న్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులుగా డి.ఐశ్వర్య,జిల్లా విద్యాధికారిగా యం.రిషివర్ధన్, మండల విద్యాధికారిణి గా ద్రాక్షావల్లి,తో పాటుగా మొత్తం 19 మంది విద్యార్థులు ఉపాధ్యాయులై పాఠశాలలో వివిధ తరగతులకు వారికి కేటాయించిన సబ్జెక్టుల వారీగా బోధన చేశారు. వీరిలో మంచిగా బోధన చేసినటువంటి ముగ్గురికి ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక బహుమతులు అందజేయడం జరిగింది. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధర్ రెడ్డి , ఉపాధ్యా యులు వరలక్ష్మి , మాధవి , శివశంకర్ యాదవ్ , సురేష్ బాబు , మాధవిలత పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**పట్టణంలో ఉత్సాహంగా 5ఖ రన్.**

అయిజ జనం సాక్షి : అయిజ పట్టణంలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ , మున్సిపల్ కమిషనర్ సైదులు, మరియు వైస్ చైర్మన్ మాల నరసింహులు, కలిసి 5ఖ రన్‌ను ప్రారంభించారు.మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్



మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధి ఎంత ముఖ్యమో, ప్రజల ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా మౌలిక సదుపాయాలతో పాటు ఆరోగ్యకరమైన సమాజం కోసం మేము ప్రాధా న్యత ఇస్తు విద్యార్థులు, యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని ఆరోగ్య కరమైన జీవనశైలిని అలవర్చుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ సైదులు మాట్లాడుతూ,ఈ 5ఖ రన్ కేవలం పరుగు మాత్రమే కాదు, ఇది ప్రజలలో ఆరోగ్య చైతన్యాన్ని నింపే ప్రయత్నం. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో వ్యాయామాన్ని భాగంగా చేసుకోవాలిఅన్నారు. పట్టణ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత ఆరోగ్యంపై కూడా అందరూ దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు, కరాటే మాస్టర్లు, కరాటే విద్యార్థులు, యువత పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**ఆకునూరులో స్వయం స్వపరిపాలన దినోత్సవం**



చేర్యాల (జనంసాక్షి) మార్చి 09 : చేర్యాల మండలంలోని ఆకునూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు. డీఈఓగా కొంక మోక్షిత్, ఎంఈఓగా పులిగిల్ల రిశ్విత, హెచ్‌ఎం గా కోడెల నిహారిక, పీఈటీ గా అందె రేవంత్ తో పాటు పలువురు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా బాధ్యతల్లో పని చేశారు. వారిని పాఠశాల బృందం అభినందించి బహుమతులు అందజేశారు. జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బూరుగు సత్యనా రాయణ గౌడ్, పాఠశాల చైర్మన్ తోళ్ల రాజేశ్వరి, పీఆర్‌టీ అందె అశోక్, ఉపాధ్యాయులు నాగిల్ల శ్యాంసుందర్ రెడ్డి, దాసరి సమ్మయ్య, ఉప్పల ప్రేమ్ కుమార్, బండ సరోజినీ దేవి, చెప్యాల దేవయ్య, పెరక రాజయ్య, సీఆర్పీ లు జంగిటి కనకరాజు,రజిని పాల్గొన్నారు.

**ప్రగతి ప్రణాళికలో కౌన్సిలర్ షరీఫా బేగం ఖాజా**

చేర్యాల (జనంసాక్షి) మార్చి 09 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని 12వ వార్డులో సోమవారం స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ మహమ్మద్ షరీఫా బేగం ఖాజా ఆధ్వర్యంలో ఇంటింటా తిరిగి అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ నాగేందర్ హాజరై మాట్లా డుతూ.. వార్డుల్లో పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తా మని, ప్రజలు, వ్యాపారస్తులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఆధార్ కార్డు ఉండి 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు గ్రూపులతో సంబంధం లేకుండా



ఇందిరమ్మ చీరల పంపిణీ జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సీఏలు మమత, లత, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు ఉన్నారు.

**కడవేర్గు ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం**




చేర్యాల (జనంసాక్షి) మార్చి 09: చేర్యాల మండల పరిధిలోని కడవేర్గు ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాద్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు భోధించటం జరిగింది. ఎంఇఓగా ఏశాల కౌశిక్, హెచ్‌ఎంగా కోడూరి శివ ఉపాధ్యాయులుగా సింధు, వర్షిణి,అజేష్, సాత్విక్,అజంతా, లౌకిక్,లాస్య, నేహశ్రీ,ప్రహర్షిని, లౌకిక, సాహితీ,అఖిల్ వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు జి.బుచ్చయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు సహా పాఠ్యాంశాల్లో కూడా భాగస్వామ్యం అవడం ద్వారా నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం,జీవిత లక్ష్యాలను ఏర్పరచుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మద్దూరి పుష్ప,పూర్వ ప్రధానోపాధ్యాయులు కాసం ఉమారాణి, ఉపాధ్యాయులు అజయ్ కుమార్, వేణుగోపాల్, ప్రశాంత్ కుమార్, సీఆర్ పీ రవిందర్, మాధవి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**చిన్నారులు ఉపాధ్యాయులైన వేళ**



అడ్డాకుల మార్చ్ 9, (జనం సాక్షి)

అడ్డాకల్ గ్రామర్ హై స్కూల్లో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. సీఎం గా పి జోత్స్న, డిప్యూటీ సీఎం గా సాయిఈశ్వర్, కలెక్టర్ గా రెహాన్ ఖాన్, డిప్యూటీ కలెక్టర్‌గా సిరి, డిఈఓ గా సాయి ప్రియ, ఎంఈఓ గా అద్వైత్, ప్రిన్సిపాల్ గా అమృత, వైస్ ప్రిన్సిపల్ గా భార్గవి, పిఈటి గా భరత్, మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా నిర్వహణ బాధ్యతలు నిర్వహించారు. బోధన అంశంలో ప్రతిభా కనబరిచిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో అడ్డాకల్ గ్రామర్ హై స్కూల్ కరస్పాండెంట్ గోవర్ధనాచారి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

**విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ**

రేవల్లి మార్చి 09 (జనంసాక్షి)

రేవల్లి మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపా ధ్యాయులై ఒకరోజు ఉపాధ్యాయ వృత్తిని బాధ్యతాయు తంగా చేపట్టారు. తాత్కాలిక ఉపాధ్యాయ వేషధారణలో విద్యా ర్థులు ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ఆకర్షించారు. ప్రథమ ఉపాధ్యాయునిగా ఏ. వెంకటేష్, ఎంఈఓ గా ఎన్. మౌనిక, ఉపాధ్యాయులుగా సైదులు, సిద్దు, హితేశ్వర, అంజు, బిందు ఉపాధ్యాయ వృత్తిని పోషించారు. ఈ సందర్భంగా చక్కగా విద్యా బోధన ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రేవల్లి మండల విద్యాధికారి ఎం. బాల్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

**ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక**

- ప్రగతి ప్రణాళిక 4వ రోజు పారిశుధ్యం పనులు
- సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్



వెల్దండ మార్చి 09 ( జనంసాక్షి ):

వెల్దండ మండల కేంద్రంలో సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా 4వ రోజు సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలో పేరుకుపోయిన ఘన వ్యర్థాల తొలగింపు, పల్లె ప్రకృతి వనం నిర్వహణ, మరియు ఇతర కమ్యూనిటీ ప్రదేశాలలో పారిశుధ్యం పనులు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీను ముదిరాజ్, వార్డు సభ్యులు మసిగుండ్ల వెంకటేష్, పురుషోత్తం చారి, పాలాది రంగనాథం, గుద్దేటి కిష్టాల్, ముదిగొండ రమేష్, మారేపల్లి శ్రీను, రేవల్లి రాజు, సిర్సనగండ్ల శేఖర్, బాదేపల్లి రమేష్, రాఘవరెడ్డి, గోసుల కొండయ్య, గ్రామ నాయకులు పుల్లయ్య, రేవల్లి రాజు, చంద్రయ్య జాషువా, కార్యదర్శి గిరి గౌడ్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా మల్లన్న కళ్యాణం

నిజాంపేట: మార్చి 3(జనం సాక్షి)
నిజాంపేట మండలం నందగోకుల్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న పండుగ వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ వేడుకలలో ఎంపీడీవో రాజిరెడ్డి, ఎస్ఐ రాజేష్, సర్పంచ్ భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ఆయు రారోగ్యాలతో జీవించాలని కోరుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు కృష్ణ యాదవ్, యాదయ్య యాదవ్, రాజయ్య యాదవ్, కార్తీక్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, శ్రీశైలం యాదవ్, లక్ష్మణ్ యాదవ్, రమేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఝరాసంగం,మార్చి9(జనం సాక్షి):గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని,వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంత రావు పటేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ఝరాసంగంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 99 రోజుల ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు ,నిచ్చారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రతి నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్, స్థానిక వైద్యాధికారిని రమ్య, కొల్లూరు సర్పంచ్ శివరాజ్, నాయకులు సంగమేశ్వర్ పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాధికారులు తప్పనిసరిగా హాజరుకావాలి

– స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు .

సంగారెడ్డి, టౌన్ మార్చి 9 (జనం సాక్షి)
ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులే హాజరుకావాలని, సమయపాలన పాటించాలని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ (ఇన్‌చార్జ్) పాండు అన్నారు. జిల్లాఅధికారులు హాజరుకాకుండా, వారి సహాయకులు హాజరవుతున్న విషయం గమనించామని, ఇకపై అలాంటి పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేసారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 41 పిర్యాదులు స్వీకరించినట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి దూర ప్రాంతాల నుంచి ప్రజావాణికి వస్తారని, వారి సమస్యలను అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడమే కాకుండా, తగిన పరిష్కార మార్గాలను కూడా చూపించాలని సూచించారు. ప్రజా సమస్యల పై ఆయా శాఖల అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) మాధురి , నారాయణ్ ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి , జడ్పీసీఈఓ జానకిరెడ్డి , ఆర్డీఓలు ,వివిధ శాఖల జిల్లా అధికారులు ,ప్రజలు పాల్గొన్నారు.



# బీరంగూడ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా అదెల్లి రవీందర్

సంగారెడ్డి, మార్చి 09 (జనం సాక్షి)
బీరంగూడ అభివృద్ధి నూతన కమిటీని సోమవారం ఎన్నుకోవడం జరిగింది. బీరంగూడ కమ్యూనిటీ భవనంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గా అదెల్లి రవీందర్, ఉపాధ్యక్షులుగా పిడ్డపతి సత్యనారాయణ, నక్కల కిష్టయ్య , ప్రధాన కార్యదర్శి గా చిన్న వీరేష్ , కోశాధికారిగా బంటు శివ, కార్యదర్శి గా బంటు రమేష్ ,దండు జ్ఞానేశ్వర్, కార్యవర్గ సభ్యులు గా బంటు ప్రవీణ్ ,పెద్దవీరేష్ ,సారా నరేష్ , జ్ఞానేశ్వర్, ఆగమయ్య , సతీష్ గౌడ్, మహేష్, ఎల్ల అశోక్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన అదెల్లి రవీందర్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలు, పెద్దలు నమ్మకంతో అధ్యక్షులు గా ఎన్నుకుంనందుకు పేరు పేరున ధన్యవాదములు తెలుపుతూ ఆలయ అభివృద్ధికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. అందరి సహకారంతో ఆలయాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. గ్రామ పెద్దలు మాజీ కౌన్సిలర్ ఎల్ల రమేష్ , ప్రకాష్ రెడ్డి ,ఇంద్రేషం ప్రకాష్, సత్యనారాయణ, చిన్న వీరేశం, మాకం మల్లేష్ ,నక్కల కిష్టయ్య ,గండయ్య ,భిక్షపతి పాల్గొన్నారు.



# అయ్యప్ప ఆలయ అభివృద్ధికి విరాళం

రూ. లక్ష అందజేసిన వైస్ చైర్ పర్సన్ రేణుక చిరంజీవి

సదాశివపేట మార్చి 9(జనం సాక్షి)
సదాశివపేట పట్టణంలోని అయ్యప్ప దేవాలయం అభివృద్ధి కోసం మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఆదివారం సాయంత్రం అయ్యప్ప మందిరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి,మహిళా కౌన్సిలర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్, వైస్ చైర్మన్,మహిళా కౌన్సిలర్ లను,మహిళలకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కొరకు మున్సిపల్



వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి రూపాయలు 1.00.000 ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భవిష్యత్తులో మందిర అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు. దైవ సేవ చేయడంలో మనసుకు ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గోనే శంకర్, ఉపాధ్యక్షుడు సుధాకర్, ట్రెజరర్ రాజన్న, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ అనుమతులు లేకుండా పల్లె ప్రకృతి వనం డంపింగ్ యార్డ్ తొలగింపు

**- మాజీ సర్పంచ్ మౌనిక శ్రీధర్ రెడ్డి**
**- తహసీల్దార్ బి.అశోక్, కు గ్రామస్తుల వినతి**



**కొండాపూర్ :** మండల పరిధిలోని తొగర్‌పల్లి గ్రామ శివారులోని 418 సర్వే నెంబర్ లో పంచాయతీ అనుమతులు లేకుండానే పల్లె ప్రకృతి వనం ప్రాంతంలో చెట్లు తొలగించి డంపింగ్ యార్డ్‌ను తొలగించారని గ్రామ మాజీ సర్పంచ్ మౌనిక శ్రీధర్ రెడ్డి, గ్రామస్తులతో కలిసి తహసీల్దార్ అశోక్,కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 418లోని ప్రభుత్వ అసైన్డ్ భూమిలో బృహత్ పల్లె ప్రకృతి వనం కోసం సుమారు 8 ఎకరాల్లో వివిధ రకాల మొక్కలు నాటి ఆరు సంవత్సరాలుగా పెంచి మంచి వనంగా అభివృద్ధి చేశామని తెలిపారు. ఒక ఎకరంలో డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇటీవల ఒక ప్రైవేట్ పరిశ్రమ ప్రతినిధులు గ్రామపంచాయతీకి సమాచారం ఇవ్వకుండా, అవసరమైన అనుమతులు లేకుండానే అక్కడి చెట్లను తొలగించి డంపింగ్ యార్డ్‌ను తీసివేశారని తెలిపారు. చర్చి, బీరప్ప గుడి, మసీదు సర్వమత ప్రార్థనా స్థలాలకు గ్రామపంచాయతీ భూమిని కేటాయించినప్పటికీ అక్కడికి వెళ్లే దారి లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని . ప్రభుత్వం సంబంధిత శాఖల ద్వారా దారి ఏర్పాటు చేసి, సర్వమతాల మనోభావాలు దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. 2012లో రైతుల నుండి ప్రభుత్వం భూమిని స్వాధీనం చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు వారికి ఇంటి స్థలాలు ఇవ్వలేదని, తక్షణమే ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. చెట్లు తొలగించిన ప్రాంతంలో మళ్లీ పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేయాలని గ్రామస్తులతో కలిసి తహసీల్దార్‌ను కోరారు.

## ఉపాధి హామీ కూలీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

కూలీల పెండింగ్ బకాలు వెంటనే చెల్లించాలి

బి కే యంయు మండల కార్యదర్శి మ్యాతరి గంగమ్మ

మునిపల్లి మార్చి 9 (జనం సాక్షి)
ఉపాధి హామీ కూలీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని బి కే యం యు మండల కార్యదర్శి మ్యాతరి గంగమ్మ డిమాండ్ చేశారు. సోమవారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఉపాధి కూలీలకు రెండు పూటల ఫోటో విధానాన్ని వెంటనే రద్దు చేయాలి. అలాగే రోజుకు రూ.600 లు కూలిలకు చెల్లించాలన్నారు. ఎండలు రోజురోజుకు ముదురుతున్న సందర్భంగా పనిచేసే చోట టెంట్లు. మంచినీళ్లు.మెడికల్ కిట్లు. వసతిని ఏర్పాటు చేయాలి. మరియు ఉపాధి పని దినాలను సంవత్సరానికి 200 రోజులు పెంచాలని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ,రాజు. వినోద. రాణమ్మ.పూలమ్మ మల్లమ్మ.ఎల్లమ్మ.సంగీత తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో మార్చి 13న జాబ్ మేళా

800కు పైగా ఉద్యోగ అవకాశాలు

జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తుల్జా నాయక్

సంగారెడ్డి, మార్చి 09 (జనం సాక్షి)
తెలంగాణ రాష్ట్ర డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ ఆధ్వర్యంలో ప్రముఖ సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా ట్రాక్టర్ తయారీ యూనిట్, జహీరాబాద్ లో ఉద్యోగాల భర్తీ కోసం ప్రత్యేక జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా పరిశ్రమ ల శాఖ జనరల్ మేనేజర్ తుల్జా నాయక్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మార్చి 13, 2026 (శుక్రవారం) ఉదయం 09.00 గంటలకు సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, హనుమాన్ నగర్, ఇస్మాయిల్ ఖాన్‌పేట్ లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. అర్హత కలిగిన యువత తమ విద్యా ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు,బయోడేటా,ఇతర అవసరమైన ధ్రువ పత్రాలతో జాబ్ మేళాకు హాజరై ఉద్యోగ అవకాశాన్ని పొందాలని కోరారు.

# మా స్థలంలో భవనం నేర్పిస్తే అభ్యంతరం చెప్పవద్దా ?



శివ్వంపేట మార్చి 9 జనంసాక్షి : శివ్వంపేట మండలం సికింద్లాపూర్ గ్రామంలో పాత బంజరు భూమిలో నిర్మిస్తున్న మహిళా సమైక్య భవనం నిర్మాణానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదని మాజీ సర్పంచ్ ఏనుగు సుధాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రామారం నర్సింలు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు చేగూరి కుమార్ గౌడ్ లు పేర్కొన్నారు. సోమవారం వారు మండల కేంద్రమైన శివంపేటలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో నాయకులు, గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామానికి చెందిన చేగూరి కుమార్ గౌడ్ కు చెందిన సొంత భూమిలో మహిళ సమైక్య భవనం నిర్మాణం చేస్తూ, అందులో మూడు పిల్లర్లు అక్రమంగా అక్రమంగా నిర్మాణం చేశారని, ఇదేమి అన్యాయమని తమ పార్టీ నాయకుడి భూమిలో ఎందుకు పిల్లర్లు నిర్మిస్తున్నారని తాజా మాజీ ఉప సర్పంచ్ రామారం నర్సింలు ప్రశ్నించినందుకు అక్రమంగా కేసు నమోదు చేయించడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు.

మూడు పిల్లర్ల నిర్మాణ విషయంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్న సమయంలో ఆరోజు వీధుల్లో లేని పంచాయతీ కార్యదర్శి కి ఎటువంటి సమాచారం లేదని, అక్కడ ఏమి జరిగిందో అతనికి తెలియదని, అయినప్పటికీ కొందరి నాయకుల మాటలు నమ్మి పంచాయతీ కార్యదర్శి మాపై శివంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం దుర్మార్గమని వారు ఆరోపించారు.

మహిళా సమైక్య భవనం, కుమార్ గౌడ్ భూమిలో కనీసం కుమార్ గౌడ్ కు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అతడి భూమిని రెండున్నర ఫీట్ల మేర ఇక్కడి నుంచి అక్కడిదాకా ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే అభ్యంతరం చెప్పవద్దా అని వారు ప్రశ్నించారు. పంచాయతీ కార్యదర్శి విషయం, అలాగే స్థల వివాదం పై జిల్లా కలెక్టర్ విచారణ జరిపి నాకు న్యాయం చేయాలని మాజీ సర్పంచ్ ఏనుగు సుధాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రామారం నర్సింలు, చేగూరి కుమార్ గౌడ్, పంచాయతీ వార్డు సభ్యులు అనిత ఆంజనేయులు, చేగూరి రాజేష్ గౌడ్, నీరుడి శేఖర్, లక్ష్మీ కుమార్ గౌడ్, నాయకులు వినోద్ కుమార్ గౌడ్, నాగచరణ్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, నర్సారెడ్డి, బాచుపల్లి సత్యనారాయణ, పసుల ప్రవీణ్, శ్రీనాథ్, మహేష్, కుమ్మరి శ్రీకాంత్ లు విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా వివరణ కోసం పంచాయతీ కార్యదర్శి ఫోన్ చేయగా అందుబాటు అందుబాటులోకి రాకపోవడం విశేషం.

## విద్యార్థులకు పరీక్ష కిట్స్ అందించిన హెచ్ హెచ్ 4పి సంస్థ




జహీరాబాద్,మార్చ్ 09(జనం సాక్షి): హెల్పింగ్ హ్యాండ్స్ 4 పూర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో న్యాల్కల్ మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ మీర్జాపుర(బి), జహీరాబాద్ మండలం లోని అల్గోల్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 98 మంది విద్యా ర్థులకు రూ.15వేల విలువచేసే ఎగ్జామ్ పాడ్, జామెంట్రీ బాక్స్, పెన్స్ ను విద్యార్థులకు అందజేయడం జరిగింది. విద్యార్థులకు అందజేసి నటువంటి వస్తువులు ఎంతో ఉపయోగకరంగా ప్రోత్సాహక రంగా ఉంటాయని ప్రాజెక్ట్ డైరెక్టర్ భరత్ కుమార్ తెలియజేశారు. పాఠశాల హెచ్ఎం బి.రాజ్ కుమార్ మరియు ఉపాధ్యాయులు ఉమారాణి సంస్థ సభ్యులు వెంకట్ రాంరెడ్డి, సందీప్ ముదిరాజ్, చేతన్ చించోలి, ధన్నారం కార్తీక్, రవి కుమార్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## విబి జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలి : సిపిఎం



కొండాపూర్ మార్చు 9 జనం సాక్షి మండల పరిధిలోని గుల్లపల్లి గుంతపల్లి గ్రామాలలో ఉపాధి కూలీలతో సిపిఎం పార్టీ బృందం పర్యటన చేశారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నర్సింలు మాట్లాడుతూ గతంలో 2005లో జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని వామపక్షాల బలముతో కేంద్ర బిజెపి ప్రభుత్వం కొన్ని చెరతులతో ఉపాధి చట్టాన్ని తీసుకురావడం జరిగింది అప్పటినుండి ఇప్పటివరకు పేద కూలీలకు గ్రామాలలో ఉపాధి కూలీలకు ఉపయోగపడుతున్నటువంటి పనిని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వము అట్టి పనిని నీరుగార్చే ప్రయత్నం చేస్తా ఉంది కనుక ఉపాధిని గతంలో విధంగానే పాత పద్ధతిలోనే కొనసాగించాలనీ ప్రతికూలికి 800 రూపాయలు ఇవ్వాలని ప్రతి కుటుంబానికి 200 పని దినాలు కల్పించాలి పని జరిగిన చోట ప్రమాదవశాత్తు మరణిస్తే పది లక్షల జీవిత బీమా మెడికల్ కిట్లు పనిముట్లు ఇవ్వాలని అన్నారు ఉపాధి కూలీల జోలికి వస్తే కేంద్ర ప్రభుత్వం గద్దె దించడం ఖాయమన్నారు. రోజుకు ఉపాధి కూలీలకు దినసరి వేతనంరూ 800 పెంచాలని డిమాండ్ చేశారు, ఫోటో క్యాప్చర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కార్పొరేట్ అనుకూల తిరుగుబాటు చేయాలని వారు పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కొండాపూర్ మండల కార్యదర్శి కే రాజయ్య, కూలీలు మాణిక్ రెడ్డి, సంగమేష, బోయిని రాములు మన్నే ఎల్లయ్య, సిహెచ్ ఆంజనేయులు, వెంకటేశం గౌడ్,సావిత్రి,అమూర్త, పుష్పమ్మ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించండి
– బికేయంయు మండల కార్యదర్శి గంగమ్మ



మునిపల్లి మార్చి 09 (జనం సాక్షి) : మునిపల్లి మండలంలో పనిచేస్తున్న ఉపాధి కూలీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని బికేయంయు మండల కార్యదర్శి గంగమ్మ డిమాండ్ చేశారు. సోమవారం మునిపల్లి మండలంలో ఉపాధి హామీ కూలీల పని తీరును బికేయం యు నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి గంగమ్మ మాట్లా డుతూ... ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పెండింగులో ఉన్న నాలుగు వారాల బకాయా డబ్బు లను చెల్లించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఉపాధి హామీ కూలీలకు సమయానికి డబ్బులు ఇవ్వకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కూలీలకు బకాయ డబ్బులతోపాటు టెంటు, మంచినీటి సౌకర్యం, మెడికల్ కిట్స్ కల్పించాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ ప్రభుత్వానికి కోరారు. రోజుకు రూ. 600 కూలి చెల్లించాలన్నారు. రాజు , వినోద, రాణమ్మ ,పూలమ్మ, మల్లమ్మ, ఎల్లమ్మ, సంగీత పాల్గొన్నారు.



## గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడమే పాలకవర్గం లక్ష్యం
– చుంచనకోట గ్రామ సర్పంచ్ గొర్రె శ్రీనివాస్

చేర్యాల (జనంసాక్షి) మార్చి 09 : గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుతూ పరిశుభ్రంగా ఉంచడమే పాలకవర్గం లక్ష్యమని కుంచనకోట గ్రామ సర్పంచ్ గొర్రె శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రభుత్వ ప్రణాళికలో భాగంగా గ్రామంలో చెత్తాచెదారం, అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లో తిరిగి శుభ్రం చేశారు. తడి పొడి చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా గ్రామపంచాయతీ సేకరించి డంపింగ్ షెడ్డు కు తరలిస్తున్నామని అన్నారు. ప్రతి ఇంటి చుట్టూ అపరిశుభ్రంగా ఉండకుండా శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వట్టిపల్లి ఆగయ్య, వార్డు సభ్యులు వడ్లకొండ వెంకటేశం, శ్రీపతి కమలేష్, పండుగ మల్లేశం, బింగి ఇందిరా, కునబోయిన మమత, గుడ్ల శ్రీకాంత్ సరిత, కర్రె రజిత, అంగన్వాడి టీచర్లు రేణుక, భాగ్య, నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మునిపల్లి పంచాయతీకి ట్రాన్స్ఫార్మర్లు ఇవ్వండి
– విద్యుత్ సూపెరడెంట్ ఆఫ్ ఇంజనీర్‌కు వినతి

మునిపల్లి, మార్చు 09 (జనం సాక్షి)
సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన మునిపల్లి గ్రామపంచాయతీకి విద్యుత్ ట్రాన్స్ఫర్‌లు ఇవ్వాలని సోమవారం సంగారెడ్డిలోని విద్యుత్ సూపెరడెంట్ ఆఫ్ ఇంజనీర్‌కు నాయకులు నరేందర్ గౌడ్ వినతి పత్రం అందజేశారు. స్పందించిన సూపర్డెంట్ గుండుపల్లి గ్రామానికి విద్యుత్ ట్రాన్స్ఫార్మ్ అలాగే విద్యుత్ స్తంభాలకు మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట మునిపల్లి నాయకులు ఉన్నారు.

## గుండ్లపల్లిలో నీటి సమస్యకు మోక్షం



శివ్వంపేట మార్చి 9 జనంసాక్షి : శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామంలో చాలాకాలంగా పెండింగ్ లో ఉన్న నీటి సమస్య కు మోక్షం లభించింది. గుండ్లపల్లి గ్రామ సర్పంచ్ మమత నరసింహ యాదవ్, గ్రామస్తులు సహకారంతో పబ్బన్న కుంటలో నూతన బోరు వేసి మోటర్‌ను బిగించారు. సంవత్సరాలుగా పరిష్కారం కానీ నీటి సమస్యను సర్పంచ్ మమత నరసింహ యాదవ్ చొరవ తీసుకొని సోమవారం నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేశారు. గ్రామస్తుల సహకారంతో కిలోమీటర్ మేర నూతనంగా పైపులైన్ వేశామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేసిన సర్పంచ్ మమత నరసింహా యాదవ్ ను, నాయకులు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట మాజీ పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్ రాం రెడ్డి, ఉప సర్పంచ్ మస్కూరి సత్యనారాయణ, వార్డు సభ్యులు ఉప్పునూతల దత్తుగౌడ్, ఉప్పునూతల సత్యనారాయణ గౌడ్, సదానందం, మస్కూరి సంతోష్, పరుశురాం, మాజీ సర్పంచ్ కిషయ్య,సత్యనారాయణ రెడ్డి, బజారు మల్లారెడ్డి, బజార్ శ్రీనివాస్ రెడ్డి, మొహీనోద్దీన్, నమల్లేష్, మహేష్, ఆనంద్ యాదవ్, విభూతి రాజు, కుల్ల కుమార్, బొల్లారం కుమార్, సారా శంకర్ లాల్, ఉప్పరి సంతోష్, గొల్ల వెంకటేష్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## పంట నమోదు తప్పనిసరి

నంబరు పొలం నుంచే అప్లోడ్ చేశారా? లేదా అనేది వ్యవసాయశాఖ గుర్తిస్తుందని చెప్పారు. జిల్లాలో 2,85,774 ఎకరా లకు గాను ఇప్పటి వరకు 39827 ఎకరాలు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ గజిని, జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, కొల్చారం మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, పంచాయతీ కార్యదర్శి పనింద్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాషా ఖాదిరి, ముదిరాజ్ సంఘం నాయకులు వీరేశం, ఏ ఈ ఓ స్రవంతి, రాజశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.





## సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన

– పేట మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ

పెద్ద శంకరంపేట మార్చ్ 09 (జనం సాక్షి)
పెద్ద శంకరంపేట మండలంలోనీ గొట్టిముక్కల గ్రామంలో సేంద్రియ వ్యవసాయం విధానంలో భాగంగా పూతా ఖాతాపై కషాయం తయారీ పై సోమవారం నాడు పేట మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ రైతులకు వివరించారు. దీనిలో భాగంగా కూరగాయల పంటలైన బెండకాయ మెంతం కూరలో కోడిగుడ్డు, నిమ్మకాయ రసం మిశ్రమ తయారిపై రైతుకు వివరించారు. ఈ మిశ్రమాన్ని తగుపాలలో పిచికారి చేస్తే పూతా కాయలు అనేవి ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని దీని వలన రైతులు అధిక దిగుబడి పొందే అవకాశం ఉన్నదన్నారు. రైతులు సేంద్రియ వ్యవసాయంపై ముందుచూపు,దానిపై వచ్చే దిగుబడులకు అధిక ధరలకు విక్రయించుకొని లాభాలు పొందాలని రైతులకు వివరించారు. గొట్టిముక్కల గ్రామంలోని సాయిలు సేంద్రియ వ్యవసా యాన్ని ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి, గ్రామ సర్పంచ్ బొండ్ల రవీందర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎస్‌టిపి నిర్మాణం చేయొద్దు



అమీన్పూర్, మార్చి 9(జనం సాక్షి)
అమీన్పూర్ డివిజన్ పరిధిలోని సర్వేనెంబర్ 196 లో నిర్మించి తలపెట్టిన ఎస్టిపి నిర్మాణం చేయొద్దని శుభోదయ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు డిమాండ్ చేశారు. సోమవారం అమీన్పూర్ తాసిల్దార్ వెంకటేష్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. తాసిల్దార్ని కలిసిన వాటిలో భజప్ప నాయకుడు తనుజ రెడ్డి, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రవీందర్ రెడ్డి, అబ్దుల్ వారిష, శ్రీనివాసులు రెడ్డి, వాసు నాయుడు, రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

## అధిక ధరలకు యూరియా విక్రయిస్తున్న ఫర్టిలైజర్ షాపులు సీజ్

**- ఎరువుల బస్తాలు గోల్మాల్ : తాసిల్దార్ శ్రీనివాస్ చారి**

కొల్చారం, మార్చి 9 (జనం సాక్షి):
జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ ఆదేశాల మేరకు కొల్చారం తాసిల్దార్ శ్రీనివాస చారి, మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి సోమవారం మండలంలోని రంగంపేటలోని అజయ్ కుమార్ ఫర్టిలైజర్స్, సాయిరాం ఫర్టిలైజర్ ఎరువుల దుకాణాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా దుకాణాలలో గత రెండు రోజుల క్రితం యూరియా బస్తా రూ.300 రూపాయలకు ఒకటి విక్రయించినట్లు కొల్చారం మండలం అప్పాజీపల్లి పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ కు రైతులు ఫిర్యాదు చేయడంతో చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు తాసిల్దార్ వ్యవసాయాధికారులు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువుల బస్తాల నిల్వలు తనిఖీచేయగా తక్కువ రావడంతో దుకాణాన్ని సీజ్ చేస్తున్నట్లు తాసిల్దార్ తెలిపారు. అలాగే యూరియా అధిక ధరకు విక్రయించినట్లు రైతులు సైతం అధికారులకు ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ నుండి తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఎరువుల దుకాణాలు మూసి వేస్తున్నట్లు ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాసాచారి తెలిపారు.

## మహిళ శక్తి అమోఘం



శివ్వంపేట మార్చి 9 జనంసాక్షి :
అంతర్జాతీయ మహిళా ధినోత్సవాన్ని పరిష్కరించుకొని మండల పరిధిలోని పాంబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు) శ్రీవాణిని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధా నోపాధ్యాయులు మోహన్ రావు మాట్లాడుతూ మహిళా శక్తి అమో ఘమని, స్త్రీలు ఎందులో తక్కువ కాదని, వారు అన్ని రంగాల్లో ముందం జలో ఉంటున్నారని, మన పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీవాణి తన బాధ్యతలను ఎంతో బాధ్యతతో నిర్వర్తిస్తూ, విద్యార్థులతో మామేకమై విధి నిర్వహణలో అందరికీ ఆదర్శప్రాయంగా ఉన్నారని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సహచర ఉపాధ్యాయులు సదన్ కుమార్, శ్రీధర్ రావు, వేణుగోపాల్ రెడ్డి, జగదీశ్వర్, వామన శర్మ, చెన్నానాయక్, ఉన్నారు. అలాగే ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సందీప్, విజయ్ కుమార్ లు శ్రీవాణి సేవలను కొనియాడుతూ మహిళా ధినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

### ఉపాధ్యాయులను సన్మానించిన హెచ్ఎం సాంబయ్య

వెల్దుర్తి మార్చు 9 జనం సాక్షి
వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యా యులకు, స్కావెంజెర్లు హలీమ శకుంతల రేణుకాలను అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ప్రధానోపా ధ్యాయులు సాంబయ్య సిబ్బంది సన్మానించారు. హెచ్ఎంసాంబయ్య మాట్లా డుతూ పాఠశాల పరిశుభ్రతను కాపాడడంలో స్కావెంజర్ల పాత్ర ఎంతో ముఖ్యమైందని కష్టపడి పని చేయడం వల్లనే పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా వాతావరణం ఉంటేనే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటా రన్నారు. ఉపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాస్, నరసింహారెడ్డి, విజయ్ మోహన్, ఖదీర్, రాము, వెంకట్ రెడ్డి, ధనరాజ్ లతో పాటు మహిళా ఉపాధ్యాయులైన అర్చన, నవనీత, అమూల్య, శైలజ, వాణిశ్రీ, జయసుధ, పద్మజ, రేణుక, రాధిక, సిఆర్పి రాజు,జూ.అసిస్టెంట్ మల్లేష్‌లు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అధ్యక్ష పదవికి అందె నాని బాబు నామినేషన్



**డీసీసీ అధ్యక్షురాలు తూముకుంట ఆంక్షరెడ్డికి అందజేత**

చేర్యాల (జనంసాక్షి) మార్చి 09 : చేర్యాల మండల అధ్యక్ష పదవికి యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి, చేర్యాల మండల సోషల్ మీడియా అధ్యక్షుడు అందె నాని బాబు సోమవారం సిది ద్దిపేట జిల్లా కార్యాలయంలో డీసీసీ అధ్యక్షురాలు తూముకుంట ఆంక్షరెడ్డిని కలిసి నామినేషన్ దాఖలు చేశారు.
వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కష్ట పడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. తా ను చేస్తున్న సేవలను గుర్తించి పార్టీ మండల అధ్యక్ష పదవి ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## గంగోజీ పేటలో ఇఫ్తార్ విందు

చౌటుక్కూర్ మర్చి 9 (జనం సాక్షి): సంగారెడ్డి జిల్లా చౌటకుర్ మండలం లోని గంగోజీ పేట్ మజీద్ లో కాశపాగ ఇమ్మయ్య ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న మైనారిటీ సోదరుల కోసం ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇమ్మయ్య, పాల్గొని ఇఫ్తార్ విందు లో మైనార్టీ నాయకులతో కలిసి ఇఫ్తార్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం త్యాగం, సహనం, సేవా భావానికి ప్రతీక అని తెలిపారు. ఈ నెలలో ముస్లింలు ఉపవాస దీక్షలు పాటిస్తూ ప్రార్థనలు చేయడం ద్వారా సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని కోరుకుంటారని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మత సామరస్యాన్ని మరింత బలోపేతం చేయవచ్చని నాయకులు అన్నారు. ప్రజల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం పెంపొందిం చేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడ తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు హనీఫ్.మన్సూర్ , హైమ్మద్. గౌస్. యూసుఫ్. ఫక్కీర్. మౌలానా. అబ్దుల్ రహిమాన్ తదితరులు , మైనారిటీ నాయకులు, పాల్గొన్నారు.



## అధిక ధరలకు యూరియా విక్రయం

**పట్టించుకోని వ్యవసాయ అధికారులు**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్‌కు రైతుల ఫిర్యాదు**



కొల్చారం, మార్చు 9 (జనం సాక్షి):
రసీదులలో యూరియా బస్తా రూ.266 అమ్ముతున్నట్లు నమోదు చేస్తూ రూ 300కు విక్రయిస్తున్నారని అప్పాజీపల్లి గ్రామానికి చెందిన రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ కు ఫిర్యాదు చేశారు. మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం అప్పాజీపల్లి లో సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పంటల నమోదు యాప్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ వచ్చారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రైతులు యూరియా కొరత తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. వెంటనే సంబంధిత ఎరువుల దుకాణాల లైసెన్సులు రద్దు చేయాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ ను ఆదేశించారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సమస్యలు పరిష్కరించాలని వీధిలో పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను హెచ్చరించారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

**- ఆర్థిక సాయం అందజేత**

**- బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కానుగుల జోగయ్య**

వెల్దండ మార్చి 09 (జనంసాక్షి) నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండల కేంద్రానికి చెందిన మట్ట రామస్వామి (51) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ.. సోమవారం ఉదయం మరణించారు. కుటుంబ పెద్దను కోల్పోయి తీవ్ర దుఃఖంలో ఉన్న బాధ్యత కుటుంబాన్ని తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కానుగుల జోగయ్య కన్యాకుమారి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. మృతుని కుటుం బాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు లింగం, చలిచీమల నిరంజన్, తెలంగాణ ఉద్యమకారుల జిల్లా ఫోరం అధ్యక్షులు జంగిలి నిరంజన్, వార్డు సభ్యులు సిర్సనగండ్ల శేఖర్, రాజు, సీనియర్ నాయకులు కొమ్ము నాగయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



## బీజేపీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సంబురాలు

వనపర్తి బ్యూరో మార్చ్ 9 జనం సాక్షి

వనపర్తి మున్సిపాలిటీ,పరిధిలో ని 17వ వార్డు బిజెపి కౌన్సిలర్, డి. నిర్మల నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ సంబరాలు నిర్వహించారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు వనపర్తి మున్సిపాలిటీ 17వ వార్డులో బిజెపి కౌన్సిలర్ నిర్మల నారాయణ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, పారిశుధ్య కార్మికులకు, అంగన్వాడీ టీచర్లకు, అంగన్వాడీ ఆయాలకు, ఆర్పీలకు, మహిళా సంఘం సభ్యురాలకు, వార్డులో సీనియర్ మహిళా సంఘం సభ్యురాలను, సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తో పాటు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కల్పన, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, పట్టణ యువమోర్చా అధ్యక్షులు మండల రాజు, వార్డులోని బిజెపి కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

సర్పంచ్ నాగరాజుగౌడ్

మిడ్జిల్. మార్చి 9 (జనం సాక్షి) : గ్రామీణ ప్రాంతాలలో ఉన్న మహిళ సంఘాలను బలోపేతం చేయడానికి ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని సర్పంచ్ నాగరాజు గౌడు చెప్పారు. మండలంలో చిల్వేరు గ్రామంలో మహిళా సంఘాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని మహిళా సంఘాం భవనం నిర్మాణానికి సోమవారం మహిళా సంఘం సభ్యులు వార్డు మెంబర్లతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భ ంగా సర్పంచ్ నాగరాజు గౌడ్ మాట్లాడుతూ, గ్రామాలలో మహిళా సంఘం సభ్యులకు భవనాలు లేక ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం గుర్తించి భవన నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు ఆయన తెలిపారు. గ్రామ అభివృద్ధికి మహిళలు సహకరించాలని కోరారు. అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. బాదేపల్లి మార్కెట్ డైరెక్టర్ డైరెక్టర్ సత్యం గౌడ్ , మాజీ ఎంపీటీసీ సభ్యులు రాజారెడ్డి , వార్డ్ సభ్యులు మల్లేష్, హుస్సేన్, నాగార్జున, జంగమ్మ, విజయ జ్యోతి, మహిళా సంఘ సభ్యులు, యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





ఓఎంఐఎఫ్ ఆధ్వర్యంలో..




అమరచింత జనం సాక్షి ఆత్మకూర్ పట్టణ కేంద్రంలో ఓఎంఐఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలకోఆర్డినేటర్ పౌలు మాట్లాడుతూ 1975లో ఐక్యరాజ్యసమితి అధికారికంగా మార్చి 8న మహిళా దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించింది. ఒకప్పుడు మహిళలు వంటింటికే పరిమితం అయ్యేవారు కానీ ఇప్పుడు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తున్నారని మహిళలు పోలీసు రంగాల్లో విమాన రంగాల్లో రాజకీయ రంగంలో ముందడుగు వేస్తున్నారు అలాగే ప్రతి మహిళ కుటుంబానికి ఒక తల్లిలా ఒక చెల్లిలా మాత్రమే కాకుండా అన్ని రంగాల్లో ప్రతి ఒక్కరు మంచి ప్రమిదలుగావెలగాలని ఆయన తెలియజేశారు. మహిళా అభివృద్ధి సమాజానికి దేశానికి ఎంతో అవసరం అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ వర్కర్ సల్వమ కళావతి జయమ్మ నిర్మల వై లక్ష్మి అంజమ్మ సత్యమ్మ నిర్మలమ్మ అశ్విని టైలరింగ్ టీచర్ గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయినీలకు సన్మానం

శ్రీరంగాపూర్ మార్చి 9 జనం సాక్షి.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కంభాళాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయినీలకు శాలువా పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలను గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మహిళలు లేనిదే మనుషుల మనుగడ ఉండదని వారిని గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వరలక్ష్మి , మాధవి , శివశంకర్ యాదవ్ , సురేష్ బాబు , మాధవి లత , పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# గోవా మద్యం పట్టివేత

కృష్ణ, మార్చి 9 (జనం సాక్షి ): కృష్ణ మండలం గుడేబల్లూర్ శివారులోని 167 సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద సోమవారం వాహనంలో అక్రమంగా గోవా మద్యం తరలిస్తుండగా తనిఖీలో ఎన్ డీపీఎల్ 3.465 లీటర్లు మద్యం బాటిళ్లను స్వాధీనం చేసి కేసు నమోదు చేసినట్లు నారాయణపేట ఎస్ హెచ్ ఓ టీం ఎస్ఐ శిరీష, తెలిపారు.ఈ తనిఖీలో ఎస్సై శిరీష, ఎక్సైజ్ ఎస్సై శంకర్ నాయక్, వెంకటరెడ్డి, కానిస్టేబుల్స్,, పాల్గొన్నారు.

# నడిగడ్డ సాహిత్య వేదిక తరపున పద్యాల పోటీలు



మల్దకల్ మార్చి 9(జనంసాక్షి) మండల పరిధిలోనిదాసరిపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు పద్యాల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు వేమన,సుమతి శతక పద్యాలు అవలీలగా రాగయుక్తంగా చెప్పడం జరిగింది. న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు లక్షన్న, శ్రీకాంత్ విజేతల్ని ఎంపిక చేశారు.నడిగడ్డ సాహిత్య వేదిక అధ్యక్షుడు అవనిశ్రీ కవి,రచయిత ఈ కార్యక్రమంలో పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.నడిగడ్డ సాహిత్య వేదిక సంస్థ ద్వారా సాహిత్య, సామాజిక కార్యక్రమాల ద్వారా చైతన్య కార్యక్రమాలు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మన్న,శ్రీకాంత్,గ్రామ బి.ఆర్.ఎస్.నాయకులు ఇద్దుంగోవింద్,పుండుకూర సర్వేష్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణ శిబిరం

శ్రీరంగాపూర్ మార్చి 9 జనం సాక్షి.

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్సీ బిల్డింగ్ నందు నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు నాలుగు రోజుల శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీడీవో రవి నారాయణ, ఎంపీవో రాజు గ్రామాలలో పరిపాలనాపరమైన విధాలాన, అభివృద్ధి పనులపై నిర్వహణపై అవగాహన గురించి, గ్రామాలలో వార్డుల్లో ఉన్న సమస్యలను పరిష్కరించుటకు వార్డు మెంబర్లు తమ యొక్క కర్తవ్యం గా భావించి పరిష్కరించాలని ఎంపీ డివో రవి నారాయణ తెలియజేశారు. ఎంపీఓ రాజు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంగా పనులను పూర్తి చేయాల్సిన బాధ్యత వార్డు సభ్యులు తమ బాధ్యతలను తెలుసుకొని గ్రామాల ప్రగతికి సహకరించాలని ఎంపీవో రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో 82 వార్డు మెంబర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.





# విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

ప్రాధాన్య తనిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా కృషి చేస్తుందన్నారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు చదువుపై మరింత దృష్టి సారించాలని సూచించారు. హాల్ టికెట్లు అందాయా, అందులో వివరాలు సరిగ్గా ఉన్నాయా అని విద్యార్థు లను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలకు రివిజన్ చేస్తున్నారా అని ప్రశ్నిస్తూ ఎలాంటి ఆందోళనలకు గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని విద్యార్థులను ప్రోత్సహించారు.

పాఠశాలలో మధ్యాహ్న భోజన షెడ్యూల్‌పై అసంతృప్తి

పాఠశాలలో మధ్యాహ్న భోజన షెడ్యూల్ సరిగా అమలు కావడం లేదని గుర్తించిన కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత సంస్థకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు గుడ్లు అంది ంచడం లేదని గమనించి, వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**ప్రధానోపాధ్యాయుడి గైర్హాజరుపై ఆగ్రహం**

ఇస్నాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుమతి లేకుండా గైరాజర్ కావ డంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత ప్రధానో పాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని, అదేవిధంగా కొంత మంది ఉపాధ్యాయులు డుమ్మా కొట్టడం పై ఎంఈఓ వివరణ ఇవ్వాల న్నారు. అలాగే పర్యవేక్షణ లోపి ంచినందుకు ఎంఈఓకు కూడా షోకాజ్ నోటీసు ఇవ్వాలని జిల్లా విద్యాధికారికి సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని కలెక్టర్ స్పష్టం చేసారు. శానిటేషన్ గ్రాంట్ కింద ఎంత మందిని ఎంగేజ్ చేసుకుం టున్నారో, వారి పేర్లు, ఎప్పటి వరకు పేమెంట్ చేశారన్న వివరాలను అందించాలని సూచిం చారు. పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ సరిగ్గా లేకపోవడం , డైనింగ్ హాల్ సరిగా శుభ్రం చేయకపోవడం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

**డంపింగ్ యార్డ్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి**

ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యార్డును పరిశీలించిన కలెక్టర్, అక్కడ మంటలు చెలరేగిన ప్రాంతాన్ని 24 గంటల్లో వాటర్ ట్యాంకర్ల సహాయంతో పూర్తిగా ఆర్పివేయాలని ఆదేశించారు. సెగ్రిగేషన్ ప్రాంతంలో ఉన్న లెగసీ వ్యర్థాలను 48 గంటల్లో పూర్తిగా తరలించి ఆ ప్రదేశాన్ని శుభ్రం చేయాలని సూచించారు. డంపింగ్ యార్డ్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అక్రమంగా చెత్త వేయకుండా 24 గంటల పర్యవేక్షణ ఉండేలా ఒక కార్మికుడిని నియమించాలని ఆదేశించారు. అలాగే వ్యర్థాలను సేకరించే మున్సిపల్ ఆటోలు, ప్రైవేట్ వాహనాల ద్వారా చెత్తను ఎక్కడ ప్రాసెస్ చేస్తున్నారు, ఎక్కడికి తరలిస్తున్నారు అనే అంశంపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆయా అంశాలపై వెంటనే చర్యలు తీసుకొని యాక్షన్ టేకన్ రిపోర్ట్ ను సమర్పించాలని సంబంధిత మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఈ సందర్భనలో కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్ పర్సన్ సుమలత, మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, అధికారులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి టీకాలను తప్పనిసరి వేయించాలి

**- డాక్టర్ శివరాజ్**



మిడ్జిల్ మార్చి 9 (జనం సాక్షి) : గ్రామాలలో ఉండే రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను తప్పనిసరిగా వేయించాలని సోమవారం డాక్టర్ శివరాజ్ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఉచిత గాలికుంటూ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ఈ10.03.2026 నుండి 09.04.2026 వరకు గ్రామాలలో నిర్వహించబడుతుందని ఈ అవకాశాన్ని గ్రామాలలో ఉండే పశుపోషణ రైతులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన



అడ్డాకుల మార్చు 9, (జనం సాక్షి)

కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో, పట్టణ గురుకులాల్లో, వివిధ విద్యా శాఖ కార్యాలయాలలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం అడ్డాకుల కేజీబివీ పాఠశాలలో బోజన విరామం సమయంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఎస్ యు టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వెంకటేష్ మాట్లాడుతూ కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్నాయని, రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్నా చాలీచాలని వేతనాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ స్పందించకపోతే మార్చి 20న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభమవుతున్న సందర్భంగా చలో అసెంబ్లీ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జయంతి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ శివరాజ్, మండల అధ్యక్షులు పి రాధ, ప్రధాన కార్యదర్శి ఎ నరేష్, మండల ఉపాధ్యక్షులు నర్సప్ప, కేజీబీవీ ప్రత్యేక అధికారి(ఎస్ ఓ) పావని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఘనంగా జీ.ఎస్.ఆర్ నాయకుడి జన్మదిన వేడుకలు



వెల్దండ మార్చి 09 (జనంసాక్షి) : జీ ఎస్ ఆర్ యువసేన నాయకుడు కల్వకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్వి నాయకులు సుమన్ నాయక్ జన్మదిన వేడుకలు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయనను గోలి శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుమన్ నాయక్ లోని సేవాభావం, యువతలో ఆయనకు ఉన్న ఆదరణను ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వెల్దండ మండల మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, నాయకులు సురేందర్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సుభాష్, వెల్దండ వాడు సభ్యులు జంగిలి ఆనంద్, నాయకులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన ఎంపీడీవోకు ఘనంగా సన్మానం



వెల్దండ మార్చి 09 (జనంసాక్షి) : వెల్దండ మండలానికి ఇటీవల కాలంలో నూతనంగా ఎన్నికైన ఎంపీడీవో ఈసం కృష్ణయ్య మొదటిసారిగా గుండాల గ్రామానికి విచ్చేసిన సందర్భంగా గుండాల గ్రామ సర్పంచ్ జక్కుల శిరీష వెంకట్ యాదవ్ వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగమయ్య, వార్డు మెంబర్లు రామకృష్ణ, ఆంజనేయులు, పంచాయతీ సెక్రటరీ వాణి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నాల్గవ రోజు కొనసాగిన ఎన్ఎస్-ఎస్ విద్యార్థుల శ్రమదానం

నాగర్ కర్నూల్, మార్చి 9 (జనంసాక్షి): బిజినపల్లి మండల పరిధిలోని వట్టెం గ్రామంలో ఎన్ ఎస్ఎస్ విద్యార్థులు నాల్గవ రోజు సేవలను కొనసాగించారు. సోమవారం వట్టెం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్--1, యూనిట్--2 విద్యార్థులు శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. పాలెంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ అటానమస్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సమాజ సేవా భావంతో పాఠశాల ప్రాంగణంలో శుభ్రత కార్యక్రమాలను చేపట్టి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవా భావాన్ని పెంపొందించడమే ఎన్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో విద్యార్థులు ముందుండి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్ ఎస్ఎస్ చైర్మన్ డాక్టర్ పి రాములు, అధ్యాపకులు యాదగిరి, మనోజ్ కుమార్, ఎన్ఎస్ఎస్ రెండు యూనిట్లు విద్యార్థులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# సృష్టికి మూలం మహిళా శక్తి

**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణ్**



నారాయణపేట మార్చి 9(జనం సాక్షి): సృష్టికి మూలం మహిళ అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కళ్యాణ నాయక్ అన్నారు. మహి ళలను గౌరవించడం భారతీయ సంప్రదాయమని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నవ యువత యువజన సంఘం ఆధ్వర్యంలో కోటకొండలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి, మహిళా దినోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా ఎన్నికైన మహిళ ప్రజాప్రతినిధులను ప్రత్యేకంగా సత్కరించారు. కోటకొండ సర్పంచ్ వెంకట రాములు గౌడ్, పరిసర గ్రామాలైన అభంగాపూర్ సర్పంచ్ రవి, తిరుమలపూర్ సర్పంచ్ లక్ష్మయ్య ,బొమ్మను పాడు సర్పంచ్ రాజు, ఊటుకుంట తండా సర్పంచ్ వెంకట్ నాయక్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులను కూడా నవ యువత నాయకులు ఘనంగా సత్కరించారు. కళ్యాణ్ మాట్లాడుతూ మహిళల స్వావలంబన కోసం, మహిళల ఆత్మగౌరవం కోసం ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని చెప్పారు. తల్లిగా, భార్యగా, గృహిణిగా తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తుందని చెప్పారు.అనంతరం భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్, నారాయణపేట జిల్లా మాజీ అధ్యక్షులు పగడాకుల శ్రీనివాసులు మాట్లాడుతూ.. సరిగ్గా ఆరు సంవత్సరాల క్రితం కోటకొండలో మార్చి 8, 2020 తేదీన స్వామి వివేకానంద విగ్రహం ప్రారంభించడం ఒక చరిత్ర అని చెప్పారు. అది శుభదినము అని, కోటకొండ గ్రామంలో అంతటి బహిరంగ సభ, అంతటి వేడుక కనివిని ఎరుగని స్థాయిలో నిర్వహించడం నవ యువత నాయకుల గొప్పతనం అని కొనియాడారు. అప్పటి హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ చేత స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించడం కోటకొండలో మరుపురాని, తిరుగురాని మహోన్నత అద్భుత ఘట్టం అని గుర్తు చేశారు. దాని గురించి ఎన్ని సార్లు చెప్పుకున్నా, ఎంత చెప్పుకున్నా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని చెప్పారు. నాటి మధుర స్మృతులు నిలిచే ఉంటాయన్నారు.ఎటువంటి రాజకీయ నాయకుల సహకారం లేకున్నప్పటికీ, కార్యక్రమాన్ని న భూతో న భవిష్యత్ అనే రీతిలో తీర్చిదిద్దడం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.

నికార్సైన కార్యకర్తకే బిజెపి జిల్లా అధ్యక్ష బాధ్యత : బాలస్వామి

నిజమైన, నికార్సైన సిద్ధాంతంతో స్వామి వివేకానంద సిద్ధాంతాన్ని ఆచరించడం వల్లే నారాయణపేట తొలి బీజేపీ జిల్లా అధ్యక్ష బాధ్యత చేపట్టినట్లు పగడాకుల శ్రీనివాస్‌ని నవ యువత వ్యవస్థాపక అధ్యక్షులు బాలస్వామి ప్రశంసించారు. కార్యక్రమంలో నవ యువత యువజన సంఘం నాయకులు పగుడాకుల రవి,ఎంగలి సిద్దు, చర్లపల్లి అంజి, కమ్మరి మహేష్, చెవుల రవి , డాక్టర్ సురేందర్, ఎంగలి నవీన్, చుక్క గోవిందు, చుక్క రాజు, సాకలి రామకృష్ణ, కావలి నరసింహులు, కంచె కుమార్, వేపూరు కాంతు రెడ్డి, చుక్క ఆశప్ప, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బైక్ ఢీకొని వ్యక్తి మృతి



నారాయణపేట మార్చి 9(జనం సాక్షి): నారాయణపేట మండలం లోని షేర్నపల్లి గ్రామానికి చెందిన గోవిందోళ్ల నర్సింగప్ప (47) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన జరిగింది.దాంతో బాధితులఇంటి వద్దకే వెళ్లి పోలీసులు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశారు.కుటుం బ సభ్యులు తెలిపిన వివరా ల ప్రకారం నర్సింగప్ప రోజు వారీ కూలీ పనుల కోసం కొల్లంపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈనెల 8 సాయంత్రం సుమారు 6:30 గంటలకు కొల్లంపల్లి స్టేజి సమీపంలోని వడెప్ప అన్న పూర్ణ రైస్ మిల్ వద్ద రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా, నారాయణపేట నుండి వచ్చి న స్పెండర్ ప్లస్ బైక్ (టీఎస్ 6ఈఐ 7563) అతివేగంగా వచ్చి వెనుక నుండి ఢీకొట్టింది.ఈ ప్రమాదంతో నర్సింగప్ప తలకు తీవ్ర గాయాలు కావడంతో మొద ట నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం మెరుగైన చికిత్స కోసం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా సోమవారం ఉదయం సుమారు 6:30 గంటలకు చికిత్స పొందుతూ మృతి చెందారు.బైక్ నడిపి న వ్యక్తి నారాయణపేటకు చెందిన శ్రీనుగా గుర్తించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న నారాయణపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శివశంకర్, రూరల్ ఎస్సై రాముడు సంఘటన స్థలానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యుల నుండి ఫిర్యాదు స్వీకరించి ఆన్-సైట్‌లోనే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి కేసును బి ఎం ఎస్ చట్టం కింద నమోదు చేసినట్లు తెలిపారు.పోలీస్ స్టేషన్‌కు రాలేని పరిస్థితిలో ఉన్న బాధితుల వద్దకే వెళ్లి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయ డం ద్వారా న్యాయం ఆల స్యం కాకుండా చర్యలు తీసు కున్నామని, ప్రజలకు ఎలాం టి సమస్య వచ్చినా వెంటనే స్పందించడం పోలీస్ శాఖ బాధ్యత అని అధికారులు తెలిపారు.ప్రజల భద్రత కోసం నారాయణపేట జిల్లా పోలీసులు ఎప్పుడూ సిద్ధం గా ఉంటారని, అవసరమైన సందర్భాల్లో స్వయంగా ప్రజల వద్దకే వెళ్లి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుం టామని తెలిపారు.

## గౌరెడ్డిపల్లిలో పారిశుద్ధ్య పనులు



తెలకపల్లి, మార్చి 9, (జనం సాక్షి): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక (99 రోజు లో ప్రణాళిక )లో బాగంగా మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి లో సోమవారం గ్రామ సర్పంచ్ జిల్కరి శిరీష ఈశ్వర్ అధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో విద్యార్థులు ఆటలు ఆడులాకోవడనికి ఇబ్బంది కారంగా ఘన వ్యర్థాలు మట్టి దిబ్బల ను పిచ్చి మొక్కలను తొలిగించి కూలీలతో మైదానంలో పేరుకుపోయిన చెత్త ను మొత్తం తొలిగించారు ఈ కార్యక్రమాల్లో వార్డు సభ్యులు కొమ్ముల కృష్ణయ్య గడ్డం లక్ష్మణ్. యం నరేందర్ రెడ్డి. మాజీ వార్డు సభ్యులు సంగిశెట్టి కర్ణాకర్ గ్రామ పెద్దలు చిట్టగొండ మల్లేష్ .గడ్డం రామకృష్ణ. అతినారపు పర్వతాలు. అతినారపు మల్లయ్య. రేకులు శేఖర్ ఫుల్జాల శ్రీను గ్రామ గాజుల భీమయ్య పంచాయతీ కార్యదర్శి వీరాస్వామి పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ దేవత ఉత్సవాలు

తెలకపల్లి, మార్చి 9 (జనం సాక్షి): రేణుక ఎల్లమ్మ దేవత ఉత్సవాలు మండల కేంద్రమైన తెలకపల్లిలో సోమవారం ఘనంగా నిర్వహించారు గత ఐదు రోజులుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్లమ్మ తల్లి ఆలయంలో మారుపాకుల కౌండిన్య గౌడ కులస్తులు ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. సోమవారం దేవాలయం నుండి ఈదమ్మ గుడి వరకు ఈదమ్మ బోనంతో ఊరేగింపు గా ఘనంగా తరలి వెళ్లారు. అనంతరం దేవాలయం నుండి బొడ్రాయి వరకు అమ్మవారి కుండలతో ఊరేగింపుగా మహిళలు , భక్తులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. సాయంత్రం ఎల్లమ్మ తల్లిని గంగాకు తీసుకెళ్లి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.



# పట్టణంలో పట్టపగలే దొంగతనం

గద్వాల టౌన్ మార్చి 9 జనంసాక్షి

గద్వాల్ పట్టణం బీడీ కాలనీలో కోట్ల రామన్న ఇంటిలో పట్టపగలే దొంగతనం.రెండు తులాల బంగారు,నలభై వేల రూపాయలు నగదు ఎత్తుకెళ్లిన దొంగలు.సోమవారం ఉదయం 10 గంటల సమయంలో దేవాలయానికి వెళ్లి సుమారు పదకొండు గంటల సమయంలో ఇంటికి వచ్చి చూడగా ఇంటికి వేసిన తాళం పగిలి ఉండడంతో ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలు తెరిచి ఉండడం అందులో ఉన్న రెండు తులాల బంగారు 40 వేల నగదు చోరీ గ్రానైట్లు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.సమాచారం అందుకున్న టౌన్ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని డాగ్ స్క్వాడ్ ద్వారా పరిసర ప్రాంతాలను పరిశీలించారు.గంట వ్యవధిలోనే చోరీకి గురవడంతో కుటుంబ సభ్యులు లబోదిబోమంటున్నారు.

## పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరి చేరవు

జిల్లా రవాణా శాఖ కార్యాలయం

మెదక్, మార్చ్ 9 (జనం సాక్షి ):

ఈ--వేస్ట్ వల్ల పర్యావరణానికి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి సూచించారు.మెదక్ జిల్లా కేంద్రంలోని రవాణా శాఖ కార్యాలయం ఆవరణలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా కార్యాలయ ఆవరణను క్లినిక్ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కార్యాలయాల్లో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టి కార్యాలయ ఆవరణను పరిశుభ్రంగా తీర్చిదిద్దడం పాటు రాబోయే రోజుల్లో పరిశుభ్రతపై తీసుకునే చర్యలపై సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించినట్లు చెప్పారు.

# రోగులకు పండ్ల పంపిణీ

నాగర్ కర్నూల్, మార్చి 9 (జనంసాక్షి):

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది సోమవారం నాడు సాధారణ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని డిప్యూటీ సూపరింటెంట్ డాక్టర్ వి.శేఖర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.రవికుమార్ నాయక్ పండ్ల పంపిణీ ప్రారంభించారు. నర్సింగ్ కళాశాల విద్యార్థులు విద్యతో పాటు సేవాతత్వరత కలిగి ఉండడం మంచిదని అన్నారు. ఆస్పత్రిలోని పలు వార్డులలోని చికిత్స పొందుతున్న రోగులకు పండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, ఆసుపత్రి నర్సింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## కాకర్లను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే దంపతులు

నారాయణపేట మార్చి 9(జనం సాక్షి):నారాయణపేట మున్సిపా లిటీలో బి ఆర్ ఎస్ నుంచి ఎన్నికైన 3వ వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మను మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి,స్వాతిరెడ్డి దంపతులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రతిగా తనకు టికెట్ ఇచ్చి గెలు పుకోసం కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి స్వాతిరెడ్డి దంపతులను కాకర్ల నారాయణమ్మ ను శాలువాతోసన్మానించారు.ఈ సందర్భంగా ఎస్ ఆర్ రెడ్డి మాట్లాడుతూ కౌన్సిలర్ గా ప్రజలు మెచ్చే విధంగా పని చేసి ప్రజల ఆదరణ పొందాలని కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులుచెన్నారెడ్డి,ప్రతాప్ రెడ్డి,రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మన పాఠశాల శుభ్రమైన పాఠశాల కరపత్రం విడుదల



మల్దకల్ మార్చి 9(జనంసాక్షి) ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని పెద్దొడ్డి ప్రాథమిక పాఠశాలలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డు సభ్యులు గ్రామ పెద్దలు,అంగన్వాడీ టీచర్లు పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు సమావేశమై విద్యాశాఖ ప్రచురించిన మన పాఠశాల-శుభ్రమైన పాఠశాల కరపత్రాన్ని విడుదల చేశారు.పాఠశాల ప్రాంగణం, పరిశుభ్రత,ఆరోగ్యం, త్రాగునీటి వసతి,మౌలిక సదుపాయాలు,ఫర్నిచర్, రికార్డ్ నిర్వహణ,ఈ వ్యర్థాల నిర్వహణ,పర్యవేక్షణ వంటి అంశాలపై రోజువారి కార్యక్రమాలను ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య వివరించారు. పాఠశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తామని సర్పంచ్ రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ రాధ తిమ్మప్ప, ఉపాధ్యాయుడు నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీఓకు ఘన సన్మానం

వెల్దండ మార్చి 09 ( జనంసాక్షి ): వెల్దండ మండల పరిషత్ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో ఈసం కృష్ణయ్య, ఎంపీఓ లక్ష్మణ్, ఏపీఓ ఈశ్వర్ జి లను సోమవారం గుండాల సర్పంచ్ జక్కుల శిరీష వెంకటేష్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పనులను పరిశీలించడానికి గుండాల గ్రామానికి వచ్చిన సందర్భంగా అధికారులను ఘనంగా సన్మానించామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగం, వార్డు సభ్యులు కొమ్ము రామకృష్ణ, ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి వాణి, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## బీరంగూడ అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా ఆదోని రవీందర్



అమీన్పూర్, మార్చి 9 (జనం సాక్షి) : బీరంగూడ అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా ఆదెల్లి రవీందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం బీరంగూడ గ్రామ పెద్దలు సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా ఆదెల్లి రవీందర్ ను ఎన్నుకున్నారు. ఆదోని రవీందర్ మాట్లాడుతూ బీరంగూడ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఆ సమావేశంలో ఎడ్ల రమేష్, జ్ఞానేశ్వర్, రమేష్ తదితరులున్నారు.

## మండలంలో ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసిన తహసిల్దార్



చిన్నశంకరంపేట మార్చ్ 9 (జనం సాక్షి ): చిన్నశంకరంపేట మండల కేంద్రంలో ఫర్టిలైజర్ షాపులు దుకాణాలను తాసిల్దార్ మాలతీ వ్యవసాయ అధికారి లక్ష్మి ప్రవీణ్ సోమవారం తనిఖీ చేశారు. యూరియా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెంద వద్దని తెలిపారు. యూరియా కావలసినవారు స్లాట్ తో బుక్ చేసుకొని తీసుకోవాలని, ఎరువులు, పురుగు మందులు, అధిక ధరలకు అమ్మ వద్దని షాప్ యజమానులకు సూచించారు. దుకాణాలలో ఎరువు మందులు ధరల పట్టికలను షాపులో ఉంచాలని యజమానులకు సూచించారు.

## డిజిటల్ అక్షరాస్యత అవసరం పెరుగుతుంది

**- దాసరి సుధాకర్, ప్రధానోపాధ్యాయుడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మగ్దుంపూర్**

నంగునూరు, మార్చి 9, (జనం సాక్షి )
ప్రపంచం ఒక కుగ్రామంగా మారి అంతరిక్ష యుగంలోకి దూసుకెళ్లి కంప్యూటర్లకు ప్రాధాన్యత పెరిగిందని మగ్దుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ అన్నారు. ఈ తరుణంలో ప్రతి ఒక్కరికీ డిజిటల్ అక్షరాస్యత అవసరమని చెప్పారు. ముస్కాన్ డ్రీమ్స్ క్రియేటివ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హాకథాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం పాఠశాల విద్యార్థులతో వివిధ రకాల ప్రాజెక్టులను తయారు చేయించారు. ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేసి ప్రతి తరగతి నుంచి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ ప్రాజెక్టు రూపకల్పనలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి అని చెప్పారు. ప్రతి రంగంలో కంప్యూటర్ ప్రాధాన్యత పెరిగిందని చెప్పారు. కృత్రిమ మేధ (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్) యుగం ప్రస్తుతం నడుస్తున్నదని అన్నారు. ప్రతి ఒక్కరూ కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కంప్యూటర్ నిత్యావసరంగా మారిందని చెప్పారు. విద్యార్థులను డిజిటల్ అక్షరాస్యులుగా కార్యక్రమంలో భాగంగా హాకథాన్ పాల్గొన్న విద్యార్థులకు 21 శతాబ్దపు నైపుణ్యాలు నేర్పించామని అన్నారు. దీని వల్ల విద్యార్థులకు క్రిటికల్ థింకింగ్(తార్కిక విశ్లేషణ లేదా విమర్శనాత్మక ఆలోచన), సమస్యల సాధన(ప్రాబ్లెమ్ సాల్వింగ్), సృజనాత్మక ఆలోచన(క్రియేటివ్ థింకింగ్), నూతన ఆలోచన(ఇన్నోవేటివ్ ఐడియా)లు అభివృద్ధి చెందుతాయని చెప్పారు. ఈ ఈవెంట్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, జీడిపల్లి సురేందర్ రెడ్డి, దుద్దెడ పరశు రాములు, భైరు సత్తయ్య, ధీకొండ గోవర్ధన్, ఆదిరాల సాయినాథ శర్మ, ముస్లి రాజయ్య , తడకంటి రాజు తదితరులు పాల్గొన్నారు.




## బండ కొట్టవద్దని ఇద్దరిపై దాడి

శివ్వంపేట మార్చి 9 జనంసాక్షి : బండ కొట్టవద్దని తండ్రి కొడుకు పై కొందరు దాడి చేసిన ఘటన మండలంలో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం రాయగూడెం గ్రామానికి చెందిన బారిక్ గత 5 సంవత్సరాల నుండి శివ్వంపేట మండలం పాంబండకు జీవణం కోసం వచ్చి ఇక్కడ బండ కొడుతూ వాటిని బయట కు విక్రయిస్తూ, జీవితం గడుపుతున్నాడు. అయితే ఈనెల 9 న దుబ్బు సాయికుమార్ పోలం వద్ద బారిక్ కుమారుడు హీమామ్ అలాగే కూలీలు అయిన హుస్సేన్, యాకుబ్ లతో కలిసి బండపని చేస్తుండగా అదేరోజు మధ్యాహ్నం 12 గంటల సమయంలో కొంతమంది అక్కడికి వచ్చి మీ నాన్న ఏడిరా అని అతని కొడుకును అనగా, ఈ విషయం బారిక్ కు ఫోన్ ద్వారా తెలుపగా, బారిక్ అక్కడికి వెళ్ళడం జరిగింది. అప్పటికే అక్కడ రాయిల వెంకటేష్, వడ్డె మల్లయ్య, రాఘవ పాంబండ వాళ్ళు, అలాగే కేతావత్ మాన్సింగ్, గూగ్లోత్ శ్రీను భీమ్లా తండా వాళ్ళు పని ప్రదేశంలో బారిక్ ను నువ్వు బండకొట్టవద్దు, ఇక్కడ ఉండవద్దు అంటూ బారిక్‌తో గొడవపడి బారిక్ ను అతని కుమారుడు హీమమ్ లను భూతు మాటలు తిడుతూ, కర్రలు, రాళ్ళతో దాడి చేశాగా, బారిక్ తలకు, కుడి చేయికి రక్త గాయాలు కాగా, అతని కుమారుడు హీమామ్ కు వీపులో కమిలిన గాయాలు అయినాయని బారిక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు నిర్వహిస్తున్నట్లు శివ్వంపేట ఎస్ఐ సోమవారం తెలిపారు.

## స్త్రీ నిధి మొండి బకాయి దారులకు నోటీసులు



చిన్న శంకరంపేట్ మార్చ్ 9(జనం సాక్షి ) మండలంలోని స్త్రీ నిధి ద్వారా రుణాలు పొంది దీర్ఘకాలంగా బకాయి ఉన్నవారికి నోటీసులు జారీ చేస్తున్నట్లు ఐకేపీ ఏపీఎం రాములు తెలిపారు. మండల వ్యాప్తంగా సుమారు రూపాయలు 1.45 కోట్ల రూపాయలు బకాయి ఉన్నాయని వీటిని ఈ నెల 30వ తేదీ లోపు చెల్లించాలని సూచించారు. గడువులోగా స్పందించే పక్షంలో రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## మహీంద్రా సౌజన్యంతో టైలరింగ్ యూనిట్ల పంపిణీ



న్యాల్ కల్, మార్చ్ 09, (జనం సాక్షి) :
జహీరాబాద్ కు చెందిన మహీంద్రా అండ్ మహీంద్రా వారి సౌజన్యంతో పలువురు మహిళలకు టైలరింగ్ యూనిట్ లను పంపిణీ చేశారు.
సోమవారం న్యాల్ కల్ మండలం, రేజింతల్ లోని అంగన్వాడి కేంద్రంలో గ్రామ సర్పంచ్ అరుణ రెడ్డి అధ్యక్షతన జరిగిన పంపిణీ కార్యక్రమంలో కర్మాగారం యాజమాన్యం, ప్రధాన ప్రతినిధులు అనిల్ కుమార్ శ్రీకాంత్ మధు కుమార్ సదాశివ సతీష్, తదితరులు అందజేశారు. ఒక్కో మహిళకు రూ:8వేల విలువ చేసే టైలరింగ్ మిషన్ ను 15 గురికి అందజేశారు. ఇటీవల రేజింతల్ గ్రామంలో మూడు నెలల పాటు టైలరింగ్ శిక్షణ పొందిన 90 గురు మహిళల్లో అర్హులైన15 గురికీ కుట్టు మిషన్లు, శిక్షణ పొందిన 90 గురికి ప్రశంస పత్రాలను అందజేశారు. శిక్షణ పొంది టైలరింగ్ మిషన్ పొందని మహిళలకు త్వరలోనే పంపిణీ చేయునట్లు యాజమాన్యం తెలిపారు. కార్యక్రమంలో రాగిణి షణ్ముఖ సాయి, అన్వేష్, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ కార్పొరేషన్ రుణాలను ఇచ్చి కార్యకర్తలను ఆదుకోండి

– ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కి మనవి
టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి

నంగునూరు మార్చ్9 (జనం సాక్షి)
కాంగ్రెస్ పార్టీ లోని దళితులకు అత్యధికంగా కార్పొరేషన్ ఋణలిచ్చి కార్యకర్తలను ఆదుకోవాలని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రితంను కోరారు. సోమవారం మసాబ్ ట్యాంక్ కార్యాలయం లో ఆయనను కలిసి నంగునూర్ మండలనికి చెందిన నిరుద్యోగ దళితులకు నిధులు ఇచ్చి ఉపాధి కల్పించి ఆదుకోవాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్బంగా కార్పొరేషన్ చైర్మన్ ప్రితం గారు మాట్లాడుతు గత ప్రభుత్వం దళితుల నిధులు ఇతర పనులకు వాడుకుని తీరని అన్యాయం చేశారన్నారు.కాంగ్రెస్ పార్టీ కి నమ్మకంగా ఉండి కొన్ని దశబ్దాలుగా పనిచేస్తు పార్టీ గుండెల్లో పెట్టుకుని, నిస్వార్థంగా ఉన్నా దళిత యువకుల వచ్చే బడ్జెట్ లో నంగునూర్ మండలనికి అత్యధికంగా రుణాలు ఇచ్చి ఆదుకుంటనని హామీచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిద్దిపేట కౌన్సిలర్ సాకి ఆనంద్, చిన్నకోడూర్ మండల అధ్యక్షులు మీసం మహేందర్, నంగునూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బాగు శ్రీకాంత్ యాదవ్ లు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలు సంతోషమే బిఆర్ఎస్ ముఖ్య లక్ష్యం

**- మాజీ మంత్రి, అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్యే హరీష్ రావు**

సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి)
35 సంవత్సరాల క్రితమే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సిద్దిపేట నియోజకవర్గం లోని చింతమడకలో ఇఫ్తార్ విందును ప్రారంభించారని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు . రంజాన్ మాసం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎగ్బాల్ మినార్ ఈద్గా మైదానంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సిద్దిపేటలో ప్రారంభమైన ఇఫ్తార్ విందులు నేడు దేశవ్యాప్తంగా కొనసాగుతున్నాయన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కేసిఆర్ పాలన కొనసాగించారని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే హైదరాబాద్ తర్వాత మొట్టమొదటి హజ్ హౌస్ నిర్మాణం సిద్దిపేట లోనే జరిగిందన్నారు. సిద్దిపేట అభివృద్ధిలో రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. గతంలో రంజాన్ పండుగ వచ్చిందంటే సదుపాయాల కోసం వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరిగేదని అదే కెసిఆర్ సీఎం అయ్యాక సమావేశాలు నిర్వహించక ముందే పూర్తిస్థాయి సదుపాయాలను కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోనే తొలి సారిగా ఆఖరి సఫర్ అనే అంతిమా యాత్ర వాహనాన్ని సిద్దిపేట లోనే ప్రారంభించుకున్నామన్నారు.ప్రతి సంవత్సరం తన సొంత డబ్బులతో పదిమంది నిరుపేద ముస్లింలకు ఉమ్రయాత్రకు పంపిస్తున్నానన్నారు. విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని ముస్లిం మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి కెసిఆర్ ప్రభుత్వం ప్రత్యేకంగా గురుకులాలు ఏర్పాటు చేసి నమాజుతోపాటు ఇంగ్లీష్ మీడియం లో విద్య బోధన అందించిందన్నారు. రంజాన్ పండుగను అధికారికంగా నిర్వహించింది కేసీఆరేనని అన్నారు. నిరుపేదలు సైతం సంతోషంగా పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా రంజాన్ తోపను అందించామన్నారు.




నిరంతరం ప్రజా సేవే తన ముఖ్య లక్ష్యమన్నారు. మాజీ డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, మస్కటి అధినేత మస్కటి అలీలు మాట్లాడుతూ హరీష్ రావు సిద్దిపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలిపారన్నారు. ఇక్కడి ప్రజలు అన్నదమ్ముల కలిసిమెలిసి ఉంటారన్నారు.



## ముస్లిం సోదరులకు సుంకిరెడ్డి సహకారంతో ఇఫ్తార్



**వెల్దండ మార్చి 09 (జనంసాక్షి) :** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆత్మశుద్ధికి, ఆధ్యాత్మిక సాధనకు నిదర్శనమని టాస్క్ సిఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామంలో సుంకిరెడ్డి సమకూర్చిన ఖర్జూర పండ్లను ఉపవాస దీక్షలో చేస్తున్న ముస్లిం సోదరులకు గ్రామ సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామకృష్ణ,సీనియర్ నాయకులు కనకాచారి, బ్రహ్మచారి, కొమ్ము రవి, ఐక్యత పౌండేషన్ సభ్యులు వెంకట్రావు, ముస్లిం సోదరులు ఎండి అల్లాజీ, ఎండి జానీ, మహమ్మద్ అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కూరులో పేకాట నలుగురిపై కేసు

**మల్దకల్, మార్చి 9(జనంసాక్షి)** మండల పరిధిలోని ఎల్కూరు గ్రామంలో సోమవారం సాయంత్రం వెంకటేశు వెంకటేష్ షెడ్డులో పేకాట ఆడుతుండగా పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. గ్రామానికి చెందిన ఆనంద్ గౌడ్,సవారి,కటిక గోపాలు, శశిధర్ రెడ్డి లపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండా శ్రీహరి తెలిపారు. వారి వద్ద నుండి 4610 రూపాయలు,మూడు బైకులు, ఒక కారు స్వాధీనం చేసుకున్నారు.

## మైనర్ బాలిక వివాహంపై కేసు

**మల్దకల్, మార్చి9 (జనంసాక్షి)** మండల పరిధిలోనిసద్దలోనిపల్లి గ్రామంలో మైనర్ బాలికకు ఈనెల 5వ తేదీన బాల్య వివాహం చేశారని సమాచారం మేరకు ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణిఇచ్చిన ఫిర్యాదు మేరకు పెళ్ళికొడుకు కుమ్మరి పరశురాముడు, తల్లిదండ్రులు కుమ్మరి మల్దకల్, కుమ్మరి గోవిందమ్మ పెళ్లి కూతురు తల్లిదండ్రుల కృష్ణయ్య, పద్మముపై సోమవారం మల్దకల్ ఎస్సై కొండ శ్రీహరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చైల్డ్ మ్యారేజ్ లు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.




## న్యాల్‌కల్‌లో నల్ల బ్యాడ్జీలతో సమగ్రశిక్ష అభియాన్ ఉద్యోగుల నిరసన

**న్యాల్‌కల్, మార్చ్ 09 (జనంసాక్షి)** : సమ్మె కాలపు జీతాలు, పేస్కేల్ అమలు చేయాలని కోరుతూ.. సమగ్ర శిక్ష ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. సోమవారం న్యాల్ కల్ లోని మానవ వనరుల అభివృద్ధి క్రేంద్రం ఎదుట తెలంగాణ ఉపాధ్యాయ సంఘం (టీఎస్ యూటీఎఫ్) పిలుపు మేరకు ప్రభుత్వ తీరుకు నిరసిస్తూ నిరసన తెలిపారు. విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్, కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల, యుఆర్ఎస్, ఓపిఓ స్థాయిలో ఉన్న ఉద్యోగులు విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని ప్రభుత్వానికి గళాన్ని వినిపించారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని లేనియెడల నిరసన కార్యక్రమం దశలవారీగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రవి, మోహన్, రాజు, గోపాల్, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన నాణ్యతపై కలెక్టర్ ఆగ్రహం



**నాగర్‌కర్నూల్, మార్చి 9 (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యతపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయు రాలికి షోకాజ్ నోటీసులు ఇచ్చి డీఈఓ రమేష్ కుమార్ వివరణ ఇవ్వాలని చెప్పారు. కలెక్టర్ తో పాటు మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర, వైస్ చైర్మన్ బాదం రమేష్, వార్డ్ కౌన్సిలర్ నిజాం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి



**రాజాపూర్, మార్చి 9(జనంసాక్షి) :** షాద్ నగర్ నుండి రాజాపూర్ కు మేస్త్రీ పని కోసం కొంగలి బాలకృష్ణ తన ద్విచక్ర వాహనం AP 09 BJ 4408 పై, సింగారపు శివమ్మ ను కూలీ పనికి తీసుకొని వెళు తుండగా రంగారెడ్డిగూడ గ్రామ పరిధిలోని జాతీయ రహదారి 44 పై క్రితుంగా హోటల్ ముందర ద్విచక్ర వాహనాన్ని ఖా 08జుఖ 0293 నంబర్ గల కారు డ్రైవర్ లక్ష్మీ నారాయణ అవధానులు అతివేగంగా, అజాగ్రత్తగా కారును నడుపుకుంటూ వెనుక నుండి ఢీకొట్టడంతో నా భార్యా శివమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. మేస్త్రీ బాలకృష్ణ తీవ్ర గాయాలతో ఆసుపత్రి లో చికిత్స పొందుతూన్నాడని మృతురాలి భర్త సింగారపు లక్ష్మయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు కారు డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

## శ్రీ రంగనాయక స్వామికి ప్రత్యేక పూజలు



**శ్రీరంగాపూర్ మార్చి 9 (జనంసాక్షి) :** వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండలం శ్రీ రంగనాయక స్వామి ఉత్సవాలలో భాగంగా సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డికి పండ్లు ప్రసాదం అందజేశారు.చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ,నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో, పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారు కోరారు.

# ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా చూడాలి

### ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక సమీక్ష సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్



**కోహెడ, మార్చి 09 (జనంసాక్షి) :** రానున్న వేసవిలో గ్రామాలలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మంత్రి మాట్లాడారు. 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా మంత్రి అన్ని గ్రామాలలో ఉన్న ఇబ్బందులు అడిగి స్వయంగా సర్పంచ్ లను, గ్రామాల కార్యదర్శులను వారి వారి గ్రామాల లో నెలకొన్న పరిస్థితులను అడిగి తెలిసికొని వెంటనే ఆయా శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. అన్ని విషయాల్లో అగ్ర భాగానా నిలపాలని అన్నారు. అందుకు బాధ్యత యుతంగా మెదలాలని సూచించారు. మండలంలో చాలా గ్రామాలలో నీటి ఇబ్బందులు ఉన్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కొన్ని గ్రామాలలో మిషన్ భగీరథ వాటర్ రావట్లేదని, తుప్పు పట్టిన నీరు వస్తున్నాయని సర్పంచులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే సంబంధిత అధికారులు వాటిపై శ్రద్ధ తీసుకొని అన్ని గ్రామాలకు సరైన నీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. అలాగే మండలంలోని గ్రామాలలో మొదట విడతలో వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మొత్తం 480 ఇళ్లకు గాను రూఫ్ లెవెల్లో 284 ఉన్నాయని తెలిపారు అధికారులు తెలిపారు. పనులు పూర్తయిన ఇండ్లకు వెంటనే బిల్లులు సాంక్షన్ చేయాలని మంత్రి అన్నారు. పూర్తయిన ఇండ్లలో గృహప్రవేశ కార్యక్రమం చేపడతామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు అలాగే ప్రభుత్వ కార్యక్రమాలకు ఇసుక ఇబ్బంది గా ఎక్కువ ఉందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇంద్ర మహిళలకు అలాగే ప్రభుత్వ పనులకు ఇసుక పర్మిషన్ ఇవ్వాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. అలాగే ఆరోగ్య శాఖ పై మాట్లాడుతూ వయోవృద్ధులకు అలాగే పిల్లలకు, 14 నుండి 15 సంవత్సరాల బాలబాలికలకు గర్భాశయ ముఖ ద్వారా టీకాను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. అలాగే ప్రాణాంతకమైన క్యాన్సర్ కు సైతం టీకా, మందులు పంపిణీ చేస్తామని అన్నారు. కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ గ్రామాలలో ఎలాంటి ప్లాస్టిక్ ను ఎవరు వినియోగించవద్దని తెలిపారు. ప్లాస్టిక్ ను పూర్తిగా నివారించి ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని అందుకు సర్పంచులు ఆయా గ్రామాల కార్యదర్శులు పూర్తి బాధ్యత తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో ఉన్న పిల్లలు కేవలం చదువులోనే కాకుండా ఫిజికల్ గా ఫిట్ ఉండేందుకు ఆటలు ఆడాలని సూచించారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి త్వరలోనే మరో 3500 ఇళ్లు మంజూరు ఇస్తామని మంత్రి అన్నారు. ప్రగతి ప్రణాళిక 99 రోజుల లో భాగంగా కోహెడ మండలాన్ని అగ్రభాగాన ఉంచుతారని ఆశిస్తున్నాను అని మంత్రం అన్నారు. ప్రతి విషయంలో మండలాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఆయా గ్రామాల ఇన్చార్జులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు బాధ్యతాయుతంగా మెదిలి ముందుకు తీసుకెళ్లాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి, తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో కృష్ణయ్య, వ్యవసాయ అధికారి సతీష్, వైద్యాధికారిణి,పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ ఢీకొనడంతో వ్యక్తి మృతి



**రేవల్లి, మార్చి 09 (జనంసాక్షి) :** ఏదుల మండలంలోని చెన్నారం గ్రామంలో ఇసుక ట్రాక్టర్ రివర్స్ లో వస్తూ ఓ వ్యక్తికి ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని చెన్నారం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక ఏఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల మేరకు చెన్నారం గ్రామానికి చెందిన తుమ్మల రాములు తాను కట్టించుకుంటున్న ఇందిరమ్మ ఇల్లు కోసం ఇసుక తెప్పించగ శనివారం రాత్రి 09:00 గంటలకు గుండ్య వాల్యా నాయక్ తాండకు చెందిన జెరుపుల గణేశ్ ఇసుక లోడుతో చెన్నారం వచ్చి అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా ట్రాక్టర్ ను రివర్స్ చేస్తూ బెట్ట తిక్కయ్య అనే వ్యక్తిపైకి ఎక్కించడంతో అతను గాయాలతో అక్కడికక్కడే చనిపోయాడు. చనిపోయిన బెట్ట తిక్కయ్యకు ఎవరు లేరు. అతడికి చెవులు వినిపించవు, మాటలు రావు, గత కొన్ని సంవత్సరాలుగా అతనికి వరుసకు మేనల్లుడు అయిన బెట్ట రాములు అతని బాగోగులు చూస్తున్నాడు, బెట్ట రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బెట్ట రాములు కు అప్పగించినట్లు ఏఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.